www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 245 | మంగళవారం | 04- 02 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

## కనీసం వంద రోజులు పని దినాలు కల్పించలేని అధికారులు.

4



## త్వరలో 100 అమృత్ భారత్ రైళ్లు

### తెలుగు రాష్ట్రాలకు భారీగా కేటాయింపులు



తొలిఅడుగు, న్యూఢిల్లీ : 2026లోపు దేశమంతా కవచ్ టెక్నాలజీ ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర రైల్వే, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్‌కాస్టింగ్ మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. ముఖ్య స్టేషన్ల పరిధిలో కవచ్ టెక్నాలజీని వేగంగా ఏర్పాటు చేస్తున్నామని, త్వరలో అన్ని చోట్ల పూర్తిచేస్తామని తెలిపారు. అలాగే.. సికింద్రాబాద్‌లో 2

## దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలి

### - లోక్‌సభలో రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు



తొలిఅడుగు, న్యూఢిల్లీ : తెలంగాణలో కులగణన పూర్తి చేశాం.. ఈ కులగణనలో ఆశ్చర్యకరమైన విషయాలు బయటపడ్డాయి.. అంటూ లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చలో భాగంగా రాహుల్‌గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. దేశంలో 90 శాతం జనాభా ఉన్న ఓబీసీలు, దళితులు, ఆదివాసీలు, మైనారిటీలకు హక్కులు దక్కడం లేదంటూ పేర్కొన్నారు. ఈ 2

## జన్వాడ ఫాంహౌస్‌పై

# డ్రోన్ కేసు కొట్టివేయండి




తొలిఅడుగు, హైదరాబాద్ : తనపై ఉన్న రెండు కేసులను కొట్టివేయాలని కోరుతూ ముఖ్యమంత్రి దాఖలు చేసిన రెండు క్వాష్ పిటిషన్లను సోమవారం హైకోర్టు పరిశీలించింది. మాజీ మంత్రి కేటీఆర్‌కు చెందినదిగా పేర్కొంటున్న జన్వాడ ఫాంహౌజ్‌పై డ్రోన్ కెమెరా ఎగరేసిన వ్యవహారంలో నార్సింగి పోలీసులు ఆయనపై 2020లో కేసు పెట్టారు. నిబంధనలకు విరుద్ధంగా జన్వాడ ఫాంహౌస్ కట్టారని ఆరోపిస్తూ ఆ భవనంపై రేవంత్‌రెడ్డి డ్రోన్ కెమెరా ఎగరేసి ఫొటోలు తీశారు. భూయజమానిని బెదిరించి 25 ఎకరాలు కొనుగోలు చేయడంతోపాటు జీవో 111 నిబంధనలను తుంగలో తొక్కి ఆ ఫాంహౌసను నిర్మించారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. విలాసవంతమైన భవనం, ఈతకొలను, అత్యాధునిక సౌకర్యాలతో ఉన్న ఫాంహౌస్ ఫొటోలు మీడియాకు విడుదల చేశారు. ప్రైవేటు ఆస్తిపై చట్టవిరుద్ధంగా డ్రోన్

- ఎస్సీ, ఎస్టీ కేసులో దిగువ కోర్టులో ప్రత్యక్ష హాజరు నుంచి రేవంత్ రెడ్డికి మినహాయింపు
- హైకోర్టులో సీఎం రేవంత్‌రెడ్డి క్వాష్ పిటిషన్లు

ఎగరేశారని పేర్కొంటూ ఎయిర్‌క్రాఫ్ట్ చట్టం సహా పలు సెక్షన్ల కింద నార్సింగి పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. ఈ పిటిషన్‌ను కొట్టేయాలని రేవంత్‌రెడ్డి 2020లోనే హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేయగా అది తాజాగా విచారణకు వచ్చింది. రంగారెడ్డి ఎస్సీ, ఎస్టీ కేసుల స్పెషల్ కోర్టులో తనపై ఉన్న 2019 నాటి ఓ కేసును కొట్టేయాలని రేవంత్‌రెడ్డి మరో పిటిషన్ దాఖలు చేశారు.




## సంస్కరణలతోనే మెరుగైన పోలీసింగ్



తొలిఅడుగు, హైదరాబాద్ : తగిన సంస్కరణలతోనే మెరుగైన పోలీసింగ్‌కు అవకాశం ఉంటుందని డీజీపీ జితేందర్ అన్నారు. ఇండియన్ పోలీస్ ఫౌండేషన్ (ఐపీఎఫ్) ఆధ్వర్యంలో "పోలీస్ సంస్కరణల ద్వారా మెరుగైన పోలీసింగ్ అనే అంశంపై డీజీపీ కార్యాలయంలో సోమవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ..పోలీసశాఖ పనితీరుపై ఎప్పటికప్పుడు సమీక్షించుకుని పోలీసింగ్ మెరుగుపరచుకోవాలని, ఉన్నతాధికారులు 2

## కులగణన సర్వేపై సెంబ్లీ ప్రత్యేక సమావేశం



తొలిఅడుగు, హైదరాబాద్ : స్థానిక ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ నివేదికలపై చర్చించేందుకు అసెంబ్లీ, మండలి ప్రత్యేకంగా సమావేశం అవుతోంది. సమగ్ర కులగణన సర్వే, స్థానిక ఎన్నికల్లో బీసీ కోటా, ఎస్సీ వర్గీకరణ నివేదికలపై ముందుగా కేబినెట్ భేటీలో చర్చిస్తారు. అనంతరం ఈ నివేదికలపై అసెంబ్లీలో చర్చ 2

### యువతిపై హత్యాచారం,

## హత్యా



### ఘటనపై ఫైజాబాద్ ఎంపీ కన్నీరు

తొలిఅడుగు, అయోధ్య : దళిత యువతిపై హత్యాచారం ఉత్తర ప్రదేశ్‌లో దుమారం రేపుతోంది. అయోధ్య సమీపంలోని ఓ గ్రామానికి చెందిన 22 ఏళ్ల యువతి గురువారం రాత్రి భాగవతం వినేం దుకు 2

### ప్రవేశాలకు దరఖాస్తులు

## ఆహ్వానం



తొలిఅడుగు, అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఏడు గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2025-26 విద్యా 2

## ఏపీ చాలా

# నష్ట పోయింది



- రాష్ట్రానికి నిధులే లక్ష్యం..
- కేంద్రంలో కీలక వ్యక్తితో సీఎం చంద్రబాబు భేటీ
- ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేలా చర్యలు..



సుమారు రెండు గంటలపాటు జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. తొలుత 45 నిమిషాల అనుకున్న భేటీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల పరిణామాలు, ప్రస్తుతం చేపట్టాల్సిన చర్యలపై రెండు గంటల పాటు చర్చ జరిగింది. ఏపీ ఆర్థిక

తొలిఅడుగు, న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నిధులే లక్ష్యంగా సీఎం నారా చంద్రబాబునాయుడు సోమవారం 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగడియాతో భేటీ అయ్యారు. ఈ సమావేశం పరిస్థితి, గత ఐదేళ్ల వైసీపీ దుష్పరిపాలన, పలు రంగాల వారీగా జరిగిన నష్టంపై 16వ ఆర్థిక సంఘానికి సీఎం చంద్రబాబు ప్రజంటేషన్ ఇచ్చారు. దక్షిణాది రాష్ట్రాల్లో ప్రస్తుతం ఏపీ తక్కువ జీడీపీ ఉండటం, దానికి గల కారణాలపై కూడా ప్రజంటేషన్‌లో వివరించారు. ఇటీవల నీతి ఆయోగ్ ఇచ్చిన ఆర్థిక ఆరోగ్య నివేదికలో ఆంధ్రప్రదేశ్ పరిస్థితి గురించి చెప్పిందని, రాష్ట్రం అప్పు తిరిగి చెల్లించే స్థితిలో లేదని నివేదించిందని చంద్రబాబు గుర్తుచేశారు.

2014-19 మధ్య అభివృద్ధికి, ఆ తర్వాత ఐదేళ్లలో చోటు చేసుకున్న దుష్పరిపాలనతో పొంతన లేకుండా పోయిందని, రాష్ట్రం చాలా నష్ట పోయిందని ప్రజంటేషన్‌లో చంద్రబాబు తెలిపారు. 2019-24 మధ్య జరిగిన ఆర్థిక విధ్వం సంపై ప్రత్యేకంగా ప్రజంటేషన్‌లో సీఎం 2

## అంతుచిక్కని వ్యాధితో 40లక్షల కోళ్లు మృత్యువాత



తొలిఅడుగు, అమరావతి : ఏపీలో కోళ్ల మృత్యు వాత తీవ్ర కలకలం రేపుతోంది. అంతుచిక్కని వ్యాధితో లక్షల కోళ్లు మృత్యువాత పడుతుండడం కలవరపెడుతోంది. ఒకపూట ఆరోగ్యంగా కనిపించిన కోళ్లు.. మరో 2

## మరోసారి మానవత్వం చాటుకున్న సోనూసూద్



తొలిఅడుగు, విజయవాడ: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమ ంత్రి నారా చంద్రబాబు నాయుడుని ప్రముఖ నటుడు సోనూసూద్ మర్యాదపూర్వకంగా కలిశారు. తన ట్రస్టు 2

## త్వరలో 100 అమృత్ భారత్ రైళ్లు

**మొదటిపేజీ తరువాయి** కవచ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. రైల్వే బడ్జెట్‌లో తెలుగు రాష్ట్రాలకు కేటాయింపులు జరిగాయని తెలిపారు. ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో సోమవారం అశ్విని వైష్ణవ్ మాట్లాడారు. త్వరలో దేశవ్యాప్తంగా 100 అమృత్ భారత్ రైళ్లు కూడా వస్తాయని అశ్విని వైష్ణవ్ తెలిపారు. 200 వందే భారత్ రైళ్లు కూడా అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. మొత్తం రైల్వే నెట్‌వర్క్‌లో ఆటోమేటిక్ రైలు రక్షణ టెక్నాలజీ కవాచ్‌ను అమలు చేస్తామని తెలిపారు. 2026 నాటికి కవాచ్ వ్యవస్థను దేశవ్యాప్తంగా అమలు చేస్తామని.. రైల్వే భద్రత కోసం ఎన్నో సంస్కరణలు చేపట్టినట్లు తెలిపారు. ఇండియన్ రైల్వే కోసం 2.52 లక్షల కోట్లను కేంద్ర బడ్జెట్‌లో కేటాయించినట్లు తెలిపారు. రైల్వేబడ్జెట్‌లో ఆంధ్ర ప్రదేశ్‌కు రూ.9,417 కోట్లు కేటాయింపులు జరిగాయని తెలిపారు. ఏపీలో రూ.84,559 కోట్ల పనులు నిర్మాణంలో ఉన్నాయని వివరించారు.. అలాగే.. ఏపీలో 73 రైల్వేస్టేషన్లు అభివృద్ధి చేస్తున్నామని అశ్విని వైష్ణవ్ తెలిపారు. 1560 కి.మీ.కొత్త రైల్వేలైన్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఏపీకి యూపీఏ హయాం కంటే.. ఎక్కువ నిధులను కేటాయించినట్లు తెలిపారు. ఏపీకి 11 రెట్ల కేటాయింపులు పెరిగాయని వివరించారు. ఇక రైల్వే బడ్జెట్‌లో తెలంగాణకు రూ.5337 కోట్లు నిధులు మంజూరు చేశామని అశ్విని వైష్ణవ్ తెలిపారు. కాజీపేటలో రైల్వేప్రొడక్షన్ యూనిట్ ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటి వరకు తెలంగాణకు రూ.41,677 కోట్లు మంజూరు చేసినట్టు చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా 1326కి.మీ కవచ్ టెక్నాలజీ పనిచేస్తోందని తెలిపారు.

## దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలి

**మొదటిపేజీ తరువాయి** సందర్భంగా తెలంగాణలో నిర్వహించిన కులగణన గురించి ప్రస్తావించారు.. తెలంగాణలో కులగణన పూర్తి చేశామని, 90 శాతం జనాభా ఈ వర్గాలే ఉన్నట్లు తేలిందన్నారు. తెలంగాణ జనాభాలో 90 శాతం మంది ఓబీసీలు.. దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు ఉన్నారంటూ రాహుల్ గాంధీ వివరించారు. బీజేపీలో కూడా 50 శాతం మంది ఎంపీలు ఓబీసీ వర్గానికి చెందిన వాళ్లేనని, కానీ వాళ్లకు మాట్లాడే అధికారం లేదంటూ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టినప్పుడే ఆయా వర్గాలకు న్యాయం జరుగుతుందని స్పష్టంచేశారు. దీని కోసం దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రపతి ప్రసంగంలో కొత్త విషయాలు లేవని.. నిరుద్యోగ సమస్యను నుంచి దేశం బయట పడలేదని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. మేక్ ఇన్ ఇండియా వల్ల ఎలాంటి మార్పు జరగలేదని వివరించారు. ప్రధాని మోదీ మేక్ ఇన్ ఇండియా నినాదం మంచిదే అయినప్పటికీ.. దాని లక్ష్యం నెరవేరడం లేదన్నారు రాహుల్‌గాంధీ. నిరుద్యోగ సమస్యను అప్పటి యూపీఏ ప్రభుత్వంతో పాటు ఇప్పటి ఎన్డీఏ సర్కార్ కూడా పరిష్కరించలేదన్నారు. ఉత్పత్తి రంగంలో చైనా మనకంటే పదేళ్లు ముందుందని, భారత్ పూర్తిగా వెనకబడిపోయిందంటూ పేర్కొన్నారు. తయారీరంగంపై ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు.

## యువతిపై హత్యాచారం, హత్యా

**మొదటిపేజీ తరువాయి** ఇంటినుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. శనివారం ఆమె మృతదేహాన్ని అత్యంత దారుణ స్థితిలో గ్రామ సమీపంలోని కాల్వలో గుర్తించారు. కాళ్లూచేతులు విరగ్గొట్టి, కళ్లు పీకేయడమే కాక మర్మాయవాల్లో కర్ర దూర్చినట్లు తేలింది. శరీరంపై ఇతర చోట్ల తీవ్ర గాయాలున్నాయని యువతి కుటుంబ సభ్యులు ఆరోపించారు. యువతి అదృశ్యమైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేసినా సరిగా స్పందించలేదని విమర్శించారు. పోస్టుమార్టం నివేదిక కోసం ఎదురుచూస్తున్నామని, అది వచ్చాకే నిజానిజాలు తేలుతాయని స్థానిక పోలీసులు తెలిపారు. కాగా, హత్యాచార ఘటనపై మీడియాతో మాట్లాడుతూ ఫైజాబాద్ ఎంపీ అవధేశ్ ప్రసాద్ కన్నీటి పర్యంతమయ్యారు. "ఓ మర్యాద రామా.. ఓ సీతమ్మ తల్లీ మీరెక్కడున్నారు?" అంటూ రోదించారు. బాధిత కుటుంబానికి న్యాయం జరగాలని లేదంటే ఎంపీ పదవికి రాజీనామా చేస్తానని హెచ్చరించారు. లోక్‌సభలో విషయాన్ని లేవనెత్తుతానని, ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.

## 40లక్షల కోళ్లు మృత్యువాత

**మొదటిపేజీ తరువాయి** చనిపోతుండడం పౌల్ట్రీ రైతులకు తీరని నష్టం చేస్తోంది. ప్రధానంగా.. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో రోజుకు వేల సంఖ్యలో కోళ్లు మృత్యువాత పడుతున్నాయి. గత 15 రోజుల్లో సుమారు 40 లక్షల కోళ్ళు చనిపోయాయి. రోజుకు ఒక్కో పౌల్ట్రీలో 10 వేల కోళ్లకు పైగా మృత్యువాతతో కోళ్ల ఫారాలు దగ్గర గుట్టలుగుట్టలుగా పడుతున్నాయి. డిసెంబర్‌లోనే మొదలైన అంతు చిక్కని వైరస్.. సంక్రాంతి తర్వాత మరింత విజృంభించింది. దాంతో.. లక్షల్లో కోళ్లు చనిపోయి పౌల్ట్రీ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. లక్షల కోళ్ల మృతితో లబోదిబోమంటున్నారు. బాదంపూడిలోని వెంకట మణికంఠ పౌల్ట్రీ ఫారంలోనే లక్షా 60 వేల కోళ్లు మరణించినట్లు రైతులు చెప్తున్నారు. కోళ్ల మృతిపై పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు

## మరోసారి మానవత్వం చాటుకున్న సోనూసూద్

**మొదటిపేజీ తరువాయి** నాలుగు అత్యాధునిక అంబులెన్స్‌లను సోనూసూద్ అందించారు. ఈ సందర్భంగా ఆయన అందించిన అంబులెన్స్‌లను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. అనంతరం వాహనాలు అందించినందుకు చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కరోనా సమయంలో ఆయన చేసిన సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. సీఎం చంద్రబాబుతో భేటీ అనంతరం సోనూసూద్ మీడియాలో మాట్లాడారు. ఈ సందర్భంగా సోనూసూద్ మాట్లాడుతూ.. "ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ ఫెసిలిటీ అభివృద్ధి చేయడంలో మా వంతు కృషి చేస్తున్నా. చాలా మంది అంబులెన్స్‌లు కావాలని అడిగారు. అందుకే ఎమర్జెన్సీ లైఫ్ సేవింగ్ కోసం వాటిని అందిస్తున్నా. ఏపీ ప్రజలు నా హృదయానికి చాలా దగ్గరగా ఉంటారు. సీఎం చంద్రబాబు సారథ్యంలో యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోంది. ఏపీ



నా రెండో ఇల్లు లాంటిది. ఇక్కడి ప్రజలు నన్ను ఉన్నతస్థాయిలో నిలబెట్టారు. నా భార్య ఏపీకి చెందిన మహిళే. ఎవ్వరికీ ఏ అవసరం వచ్చినా ఒక్క ఫోన్ కాల్ దూరంలో ఉంటా. ప్రతి ఒక్కరూ గొప్పవారు అయ్యాక సమాజానికి సేవ చేయాలి. నటులు సైతం సినిమాల్లో నేమ్, ఫేమ్ సంపాదించాక తిరిగి సొసైటీకి ఎంతో కొంత ఇవ్వాలి. కొవిడ్ సమయం నుంచీ నేను చంద్రబాబుతో టచ్‌లో ఉన్నా. మొదటిసారిగా ఏపీకే అంబులెన్స్‌లు ఇచ్చా. నా ఫౌండేషన్ ప్రతి సామాన్యుడి కోసం పని చేస్తోంది. నేనూ సామాన్యుడిగానే ఉండాలని అనుకుంటా. ప్రజలకు సేవ చేయడానికే రాజకీయ నాయకులు ఉన్నారు. సీఎంకు ఇప్పుడే నాలుగు అత్యాధునిక అంబులెన్స్‌లు ఇచ్చా. అందులో టాప్ ఫెసిలిటీలు ఉన్నాయి. మేము ఇచ్చే వాహనాలను నడిపేందుకు డ్రైవర్లు కావాలి, మెయింటనెన్స్ చేయాలి. ఆ సపోర్ట్ ఏపీ ప్రభుత్వం నుంచి వస్తోంది. రాష్ట్రంలో వాటి అవసరం ఎవ్వరికి ఉన్నా వాడుకోవచ్చు. సీఎం చాలా బాగా రిసీవ్ చేసుకున్నారు. ఇది చాలా మందిని ఇన్‌స్పైర్ చేస్తోందని చెప్పారు. సీఎం చంద్రబాబు నన్ను ఏపీకి బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండమంటే నేను రెడీ. తెలుగులో సినిమాలు చేయలేకపోవడానికి ఫతే సినిమా నిర్మాణంలో బిజీగా ఉండడమే కారణం. ఈ సినిమాకు సిరీస్ కూడా ప్లాన్ చేస్తున్నానని" చెప్పారు.

## ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**మొదటిపేజీ తరువాయి** సంవత్సరానికి సంబంధించి ఎనిమిదో తరగతి, ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో ప్రవేశాలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రకటన విడుదల చేసింది. ఈ ఏడు గిరిజన గురుకులాల్లో ఇంటర్ ఎంపీసీ కోర్సుల్లో 300 సీట్లు, ఇంటర్ బైపీసీ కోర్సుల్లో 300 సీట్ల చొప్పున ఉన్నాయి. ఇక 8వ తరగతిలో 180 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఆన్‌లైన్ దరఖాస్తులు ఈ రోజు (ఫిబ్రవరి 3) నుంచి ప్రారంభమవుతాయి. మార్చి 2, 2025వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ప్రవేశ పరీక్ష ద్వారా విద్యార్థులను ఎంపిక చేస్తారు. ఎంపికైన విద్యార్థులకు ఉచిత విద్య, వసతితో పాటు జాతీయ స్థాయిలో నిర్వహించే పలు ప్రవేశ పరీక్షలకు ఉచితంగా శిక్షణ కూడా ఇస్తారు.

దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తప్పనిసరిగా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి ఏడో తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఎనిమిదో తరగతి ప్రవేశ పరీక్షకు అర్హులు. ఇక ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలు పొందే విద్యార్థులు ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి పదో తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే విద్యార్థులు తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.లక్షకు మించకూడదు ఉండాలి. 8వ తరగతి, ఇంటర్‌లో ప్రవేశాలు రెండింటికీ ప్రవేశ పరీక్ష ఉంటుంది.

– రాత పరీక్ష ఎలాగుంటుందంటే..

ఎనిమిదో తరగతి ప్రవేశ పరీక్షకు 7వ తరగతి సిలబస్ నుంచి ప్రశ్నలు వస్తాయి. తెలుగులో 10 మార్కులు, ఇంగ్లిష్‌లో 10 మార్కులు, హిందీలో 10 మార్కులు, మ్యాథ్స్‌లో 10 మార్కులు, ఫిజికల్ సైన్స్‌లో 15 మార్కులు, బయోసైన్స్ లో 15 మార్కులు, సోషల్ స్టడీస్‌లో 20 మార్కుల చొప్పున మొత్తం 100 మార్కులకు పరీక్ష జరుగుతుంది. అలాగే ఇంటర్ ప్రవేశ పరీక్షకు పదో తరగతి సిలబస్ నుంచి ప్రశ్నలు వస్తాయి. ఇంగ్లిష్‌లో 20 మార్కులు, మ్యాథ్స్‌లో 40 మార్కులు, ఫిజికల్ సైన్స్‌లో 20 మార్కులు, బయోసైన్స్ లో 20 మార్కుల చొప్పున మొత్తం 100 మార్కులకు పరీక్ష జరుగుతుంది.

## ఏపీ చాలా నష్టపోయింది

**మొదటిపేజీ తరువాయి** చంద్రబాబు వివరించారు. దీని కారణంగా.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై చూపుతున్న ప్రభావం గురించి ప్రత్యేకంగా సీఎం చంద్రబాబు వివరించారు. గత ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్ల అప్పులు తీసుకువచ్చారని, దానికి తోడు మరో రూ. లక్షన్నర కోట్లకు పైగా... పెండింగ్ బిల్లులు పెట్టిపోయారని చంద్రబాబు తెలిపారు. ఈ పరిణామాల నుంచి రాష్ట్రాన్ని ఆర్థికంగా గట్టెక్కించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కూడా ప్రజంటేషన్‌లో చంద్రబాబు పేర్కొన్నారు. పోర్టులు, లాజిస్టిక్ పార్కులు, పరిశ్రమలు వచ్చేందుకు అనువైన వాతావరణాన్ని ఎలా తయారు చేస్తోంది. పోర్ట్ ఆధారిత అభివృద్ధికి ఉన్న మార్గాలపై కూడా వివరించి అందుకు సహకరించాలని కోరారు.

పోర్టు ఆధారిత, పరిశ్రమల ఆధారిత అభివృద్ధి ఎలా చేయాలన్న దానిపై ఇరువురు నేతలు కీలకంగా చర్చించారు. డీప్ టెక్నాలజీ, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఎనర్జీ, ఏఐకు సంబంధించిన విషయాలను ఎలా ఉపయోగించుకోవాలనే విషయాలపై ప్రజంటేషన్‌లో సవివరంగా సీఎం చంద్రబాబు చెప్పారు. తిరిగి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరిస్తూనే... అన్ని అంశాల్లో ఆర్థిక సంఘం కూడా తగిన సహకారం ఇవ్వాలని కోరారు. ప్రజంటేషన్ అనంతరం చాలా అంశాలపై చంద్రబాబు, అరవింద్ పనగడియా చర్చించారు. దేశంలో ఆర్థిక వ్యవస్థలను బలోపేతం దిశగా తీసుకువెళ్లడంలో చంద్రబాబు తీసుకున్న చర్యల గురించి అరవింద్ పనగడియా ప్రస్తావించారు.

– పోర్టుల ద్వారానే ఎక్కువ ఆదాయం..

ప్రస్తుతం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఏడు రాష్ట్రాలు పోర్టుల ద్వారానే ఎక్కువ ఆదాయం సాధిస్తున్నారని, తెలంగాణ మాత్రమే అందుకు భిన్నంగా ఉందని ఇరువురి మధ్య చర్చించారు. తెలంగాణ కూడా ఎక్కువగా హైదరాబాద్ ఆధారంగానే అభివృద్ధి పథంలో ఉందని, గతంలో చేపట్టిన చర్యలు హైదరాబాద్‌ను ప్రపంచానికి అనుసంధానం చేశాయని పనగడియా పేర్కొన్నారు. బిల్ గేట్స్ హైదరాబాద్ రావడం, దాని కొనసాగింపుగా.. చాలా ప్రపంచ సంస్థలు ఎలా హైదరాబాద్‌కు అనుసంధానం అయ్యాయన్న విషయాను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆర్థిక వ్యవహారాల్లో గుజరాత్, మహారాష్ట్ర మోడల్స్‌తో పాటు సంయుక్త ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన ప్రయోగంలో హైదరాబాద్ మోడల్ ఎలా విజయవంతం అయిందో ఇరువురి మధ్య చర్చ జరిగింది. వీటితో పాటు 2014-19 మధ్య స్వచ్ఛ భారత్, డిజిటల్ కరెన్సీ వంటి విషయాల్లో చంద్రబాబు ఇచ్చిన నివేదికలు, ప్రస్తుతం వాటి ఫలితాలను చర్చ సందర్భంగా అరవింద్ పనగడియా ప్రస్తావించారు.

## సంస్కరణలతోనే మెరుగైన పోలీసింగ్

**మొదటిపేజీ తరువాయి** పోలీసస్టేషన్లు, కార్యాలయాల్లో ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తే కొంత మార్పు జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర పోలీస్ శాఖను ముందంజలో ఉంచేందుకు నూతన విధానాలను అవలంబిస్తూ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని డీజీపీ తెలిపారు. బాధితులపట్ల సానుకూలంగా స్పందించడం, నైపుణ్యతతో దర్యాప్తు, కమ్యూనిటీ పోలీసింగ్, సిబ్బంది ప్రవర్తన వంటి అంశాలపై దృష్టి సారిస్తున్నామని చెప్పారు. అంతర్గత పోలీస్ సంస్కరణల ప్రాజెక్టు.. పంజాబ్, రాజస్థాన్, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల్లో ఉందని ఐపీఎఫ్ ఉపాధ్యక్షుడు ఈశ్‌కుమార్ తెలిపారు. రాష్ట్రంలోని వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలో ప్రజల అభిప్రాయాలు సేకరించి తగిన శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు.

## అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

**మొదటిపేజీ తరువాయి** జరగనుంది. స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ 42 శాతానికి పెంచుతామని, ఎస్సీ వర్గీకరణకు అనుకూలమంటూ ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ప్రభుత్వానికి సవాల్‌గా మారాయి. అయితే సీఎం రేవంత్ మాత్రం దీనిపై వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగానే అసెంబ్లీ ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ చర్చలో బీఆర్ఎస్, బీజేపీ సభ్యులనూ భాగస్వాములను చేసి.. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే చట్టాన్ని సవరించాలని కోరుతూ అసెంబ్లీ తీర్మానాన్ని కేంద్రానికి పంపనున్నారు.

బీఆర్ఎస్ హయాంలో సమగ్ర కుటుంబ సర్వే ఈ సమావేశాల్లో బీఆర్ఎస్‌ను టార్గెట్ చేసేందుకు కాంగ్రెస్ ఏ విధంగా వ్యవహారించబోతోందనే అంశంపై ఆ పార్టీ నేతలు సంకేతాలు ఇస్తున్నారు.



హైదరాబాద్
తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# ప్రభుత్వ పథకాల్లో అర్హులైన జర్నలిస్టులకు ప్రాధాన్యం ఇవ్వాలి

- ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయించాలి
- టీఎస్‌జేయూ జిల్లా అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్

తొలిఅడుగు, జనగామ, జనవరి 03 : జనగామ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాల్లో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్‌జేయూ) జిల్లా అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్ కోరారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన టీఎస్‌జేయూ జిల్లా కార్యవర్గ సభ్యులు సోమవారం జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషాను సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ సమస్యలపై కమిటీ సభ్యులు కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లాలో దాదాపు 200 మంది వరకు వర్కింగ్ జర్నలిస్టులు ఉన్నారని, వీరంతా పేద, మధ్యతరగతికి చెందిన వారేనని పేర్కొన్నారు. జర్నలిజం మీద ఉన్న మక్కువతో ఈ వృత్తిలోకి వచ్చి ఎన్నో కష్ట నష్టాలకోర్చి నిత్యం విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల్లో చాలా మందికి సొంత ఇండ్లులేక అద్దె గృహాల్లో ఉంటున్నారని వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో స్థలం ఉన్న వారికి ఇల్లు కట్టుకునేందుకు ఆర్థిక సాయం చేయడంతో పాటు స్థలాలు లేని వారికి ఇంటి స్థలం కేటాయించి ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతీ జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యం ఇచ్చి సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. ఇందుకు కలెక్టర్ రిజ్వాన్ బాషా సైతం సానుకూలంగా స్పందించినట్టు నరేందర్ తెలిపారు. జిల్లా కేంద్రమైన జనగామలో ఇప్పటివరకు జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్ లేదని విచారకరం అన్నారు. జిల్లాలో ప్రెస్ క్లబ్ కోసం స్థలం కేటాయించి భవనం నిర్మించాలని కోరారు. అప్పటివరకు కలెక్టరేట్ లోని ఏదైనా ఖాళీగా ఉన్న గదిని ప్రెస్ క్లబ్ కు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పర్యటన సందర్భంగా రెండు పార్టీల ఘర్షణలో గాయపడిన టీవీ 9 జర్నలిస్ట్ ఉపేందర్ విషయాన్ని కలెక్టర్‌కు వివరించడంతో పాటు దాడికి పాల్పడిన వారిపై కఠిచర్యలు తీసుకోవాలని కోరినట్టు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో టీఎస్‌జేయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మగాని శ్రీకాంత్ గౌడ్, కోశాధికారి కొన్నె ఉపేందర్, గౌరవ సలహాదారు చీల కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు గంగిశెట్టి మహేష్ కుమార్, చిటుకుల ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులు రమేష్ యాదవ్, గన్ను కార్తీక్, ఓంకార్, చెల్లోజు నవీన్ చారి, ఆఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 7న వేల గొంతులు లక్ష డప్పుల తో కదలిరండి..

- మహాజన వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు తిప్పారపు ఉపేందర్ మాదిగలి



తొలిఅడుగు, జనగామ, జనవరి 03 : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు జనగాం జిల్లా కేంద్రంలోని మహాజన వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు తిప్పారపు ఉపేందర్ మాదిగ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... లక్ష డప్పులతో ప్రజల్లోకి వెళ్తున్నామని ఫిబ్రవరి 7న లక్ష డప్పులతో హైదరాబాద్ కు తిరిగి వస్తామని అన్నారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకులకు డప్పులతోనే దీటైన సమాధానం చెబుతామని ఆయన హెచ్చరించారు. ఇచ్చిన మాటకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కట్టుబడి ఉంటే తాము రోడ్డెక్కి పరిస్థితి వచ్చేది కాదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో మాల సామాజిక వర్గానికి చెందిన నాయకుల ప్రభావం ఎక్కువగా ఉందని, వారు వర్గీకరణకు అడ్డు తగులుతున్నారని ఆరోపించారు. ఎమ్మార్పీఎస్ ఏ ఒక్క రాజకీయ పార్టీకి అనుకూలం కాదని ఆయన తెలిపారు. వేల గొంతులు లక్ష డప్పులు రాష్ట్రవ్యాప్తంగా మాదిగలంతా భారీ ఎత్తున కదిలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మహాజన వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు తిప్పారపు ఉ పేందర్ పిలుపునిచ్చారు.

# వసంత పంచమి కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి సెంటర్ లో విద్యార్థులకు అక్షరాభ్యాసం



తొలిఅడుగు, జనగామ, ఫిబ్రవరి 03 : జనగాం మండలంలోని గానుగపహాడ్ అంగన్వాడి రెండో సెంటర్లో వసంత పంచమి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఏఎన్ఎం నవనీత అన్నారు. అనంతరం తల్లిదండ్రులకు విద్యార్థుల ఆరోగ్య క్షేమాలపైన మాట్లాడడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం శారద పాల్గొని మాట్లాడుతూ .. వసంత పంచమి రోజున విద్యార్థులకు విద్యాభ్యాసం చేపిస్తే బాగుంటుందని విద్యార్థులు అన్ని రకాలుగా విద్యా వంతులుగా మారుతారని అన్నారు. కాబట్టి గర్భిణీ బాలింతలు తమ పిల్లల్ని పాఠశాల ప్రారంభం అంగన్వాడి స్థాయి నుంచి పంపితే వాళ్ల చదువు బాగుంటుందన్నారు. అలాగే గర్భిణీ స్త్రీలు తీసుకున్న ఆహారంలో పౌష్టికంగా ఉండాలన్న ప్రభుత్వం నుంచి వచ్చే ఆహారాన్ని అందుకోవాలని అప్పుడే పిల్లల ఆరోగ్యం మెరుగుపడుతుందని పౌష్టికంగా ఉంటారన్నారు. కాబట్టి పిల్లల తల్లిదండ్రులు ఆలోచించాలని పిల్లల బంగారు భవిష్యత్తు మీద ఎప్పటికీ ఒక కన్ను పెట్టాలని చదువు అనేది ఒక ఆయుధమని ఆ చదువే సమాజంలో గౌరవం నింపే విధంగా నిలబెడుతుందన్నారు. అప్పుడే చదువు చెప్పిన గురువులకు, కన్న తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు కలుగుతుందన్నారు. కాబట్టి తల్లిదండ్రులు తమ పిల్లలని ఆ పద్ధతిలో తీసుకపోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు అక్షరాభ్యాసాన్ని నిర్వహించారు. విద్యార్థులకు పలుకలను బహుమతి ఇచ్చారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ దడిగే పద్మ ఆశా వర్కర్లు గుర్రం సునీత ఇంద్ర వార్డ్ మెంబర్ దడిగ రామక్క సిద్ధులు తదితరులు పాల్గొన్నారు

# జనగామ జిల్లా డి ఎంహెచ్ ఓ కార్యాలయంలో టి డి ఎ క్యాలెండర్ ఆవిష్కరణ.



తొలిఅడుగు, జనగాం, ఫిబ్రవరి 03 : డా. మల్లికార్జున్ రావ్ డి ఎం %డ% హెచ్ ఓ చేతులమీదుగా టి డి ఎ క్యాలెండర్స్ ఆవిష్కరించడం జరిగింది అనంతరం డి ఎం %డ% హెచ్ ఓ మాట్లాడుతూ అన్ని ల్యాబ్స్ కి పరిమిషన్ ఉండాలి ప్రతి ఒక్కరికి ఎం ఎల్ టి సర్టిఫికెట్ ఉండాలి డేట్ దాటిపోతే రిన్వాల్ చేయుంచుకోవాలి. ల్యాబ్ టెక్నీషియన్స్ అందరు సమాజ సేవ కార్యక్రమం లో ముందు ఉండాలని మా నుండి సాయసహకారం ఎప్పుడు ఉంటుంది అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిధిగా రాష్ట్ర అధ్యక్షులు యం. రమేష్, రావడం జరిగింది మా ల్యాబ్ సభ్యలను ఇబ్బందిలకు గురి కాకుండా మీ నుండి సపోర్ట్ కావాలని వారు కోరడమైనది ఇ కార్యక్రమం లో జిల్లా కోశాధికారి పి. సిద్దులు,ఉపాధ్యక్షులు వి మురళి, రఘు సలహాదరులు, ఎల్లేష్ బోట్ల మురళికృష్ణ ఉపేందర్.పి శ్రీనివాస్ ఉదయ్. గణేష్. రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోని గణేష్ పుట్టినరోజు వేడుకలు





తొలి అడుగు, పరవాడ, ఫిబ్రవరి 3 : రాష్ట్ర హిందూ షెడ్యూల్డ్ కులాల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బోని గణేష్ జన్మదిన వేడుకలు పూల్ బాగ్ రోడ్డు కార్యాలయంలో అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో బోని గణేష్ మాట్లాడుతూ ... అనకాపల్లి ప్రత్యేక జిల్లాగా ఏర్పడిన జిల్లా పరిధిలో ఎస్సీలకు ఉపయోగపడే విధంగా జిల్లా స్థాయిలో అంబేద్కర్ భవనాన్ని ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నం జరుగుతుందని జిల్లా పరిధిలో ఎస్సీలకు అభివృద్ధికి అన్ని కార్యాలయాలు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా సంబంధిత శాసనసభ్యులతో మాట్లాడి ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సియ్యద్రి శ్రీనివాసరావు, కొనపల్లి సత్యనారాయణ, ఎండి.రాజు, సింగంపల్లి శ్రీనివాసరావు, కసిపల్లి మానిరాజు,మైలపల్లి పోతురాజు,బరుకు గంగరాజు,తెరపల్లి అప్పారావు, ప్రేమ్ కుమార్,పతివాడ పవన్ ,శ్రీను,పుణ్య వతి, ప్రసన్నలక్ష్మి తదితరులు పాల్గొని బోని గణేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# 84 వేలు దాటేసిన బంగారం..



తొలి అడుగు : బంగారం , వెండి ధరలు ఆల్‌టైమ్ గరిష్టానికి చేరవవుతున్నాయి. కొన్ని రోజుల క్రితం వరకు 80 వేలకు దిగువన కొనసాగిన బంగారం ఒక్కసారిగా పెరిగిపోయింది. కేంద్ర ప్రభుత్వం బంగారం దిగుమతులపై పన్నును పెంచబోతుండడమే దీనికి కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (ఫిబ్రవరి 3న) ఉదయం 6.30 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. రూ. 84, 480కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 77, 440కి చేరింది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 84, 630కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 77, 590కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 84, 480కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 77, 440కి చేరింది. వెండి ధరలు భారీగా పెరిగాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.

# ఘనంగా బోని గణేష్ పుట్టినరోజు వేడుకలు



తొలి అడుగు, పరవాడ, ఫిబ్రవరి 3 : రాష్ట్ర హిందూ షెడ్యూల్డ్ కులాల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బోని గణేష్ జన్మదిన వేడుకలు పూల్ బాగ్ రోడ్డు కార్యాలయంలో అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో బోని గణేష్ మాట్లాడుతూ ... అనకాపల్లి ప్రత్యేక జిల్లాగా ఏర్పడిన జిల్లా పరిధిలో ఎస్సీలకు ఉపయోగపడే విధంగా జిల్లా స్థాయిలో అంబేద్కర్ భవనాన్ని ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నం జరుగుతుందని జిల్లా పరిధిలో ఎస్సీలకు అభివృద్ధికి అన్ని కార్యాలయాలు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా సంబంధిత శాసనసభ్యులతో మాట్లాడి ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సియ్యద్రి శ్రీనివాసరావు, కొనపల్లి సత్యనారాయణ, ఎండి.రాజు, సింగంపల్లి శ్రీనివాసరావు, కసిపల్లి మానిరాజు,మైలపల్లి పోతురాజు,బరుకు గంగరాజు,తెరపల్లి అప్పారావు, ప్రేమ్ కుమార్,పతివాడ పవన్ ,శ్రీను,పుణ్య వతి, ప్రసన్నలక్మి తదితరులు పాల్గొని బోని గణేష్ కు పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేశారు.

# మద్ది ఆంజనేయ స్వామి వారి ఆలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ మహొత్సవం



తొలి అడుగు, జంగారెడ్డిగూడెం, ఫిబ్రవరి 3 : ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం గురవాయి గూడెం గ్రామం నందు తెల్ల మద్ది చెట్టు కింద స్వయంభులై వెలసిన మద్ది ఆంజనేయ స్వామి వారి ఉపఆలయము వద్ద శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణం సందర్భంగా అర్చక స్వాములు ఆలయ ముఖ మండపము పై ప్రత్యేక పూలతో అలంకరించిన వేదికపై శ్రీ భూ సమేత వెంకటేశ్వర స్వామి వార్లను ఆసీలను చేసి శాస్త్రష్టకంగా కళ్యాణ క్రతువు నిర్వహించారు. కళ్యాణం తొలగించడానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేశారు. కందుల పండుగగా నిర్వహించిన కళ్యాణ అనంతరం ఆలయ సిబ్బంది భక్తులకు ప్రసాదాలు అందజేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి అన్న ప్రసాదను సేకరించారు. స్వామి వారి దర్శనము విచ్చేసిన భక్తులకు ఇటువంటి అసౌకర్యము కలగకుండా పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కొరగంటి రంగారావు పర్యవేక్షణలో తగిన ఏర్పాట్లు గావించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారిణి ఆర్ వి చందన తెలియజేశారు.

# కనీసం వంద రోజులు పని దినాలు కల్పించలేని అధికారులు.

- గగ్గోలు పెడుతున్న ఉపాధి హామీ కూలీలు మరియు రైతులు.



తొలి అడుగు దినపత్రిక, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా. ఫిబ్రవరి 03 : చింతలూరు ఆలమూరు మండలం చింతలూరుం గ్రామలో ప్రధానమంత్రి ఉపాధిహామీ పథకం ద్వారా 8,60,000/- రూపాయలు ప్రస్తుతం పనుల నిమిత్తం ఉపాధి కూలీల ద్వారా పనులు చేయించుటకు నిధులు మంజూరి అయ్యిఉన్నవి.ఇంకను 3లక్షల రూపాయలు మంజూరి చేయుటకు అవకాశం ఉంది.ప్రస్తుతం రైతులు మరియు నీటి సంఘం అధ్యక్షులు సొంత సొమ్ములతో పంట కాలువ చెత్త తొలగింపు పనులు పూర్తిచేసే దుస్థితి ఏర్పడింది.చింతలూరు గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు 100రోజుల పని దినములు పూర్తిగా సమకూర్చలేకపోతున్నారు.ఈ ఆర్థిక సంవత్సరంలో సుమారు 11 లక్షల రూపాయలు ఉపాధి హామీ కూలీలకు పని చూపించినయెడల చింతలూరు గ్రామపంచాయితికి సుమారు నాలుగు లక్షల రూపాయలు గ్రాంట్ మంజూరు అయ్యే అవకాశం ఉంది. గ్రాంట్లు మంజూరు అయ్యిన వాటిని సద్వినియోగం చేసుకోకుండా ఇటు ఉపాధి హామీ కూలీలను మరియు రైతులను ఇబ్బంది గురిచేస్తున్న అధికారయంత్రాగం.

# కొడుకు పై మారుడు తండ్రి అమానుషం చిత్రం గురిచేసిన మారుడు తండ్రి



తొలి అడుగు, జంగారెడ్డిగూడెం, ఫిబ్రవరి 03 : కనికరం సోపని కసాయి తండ్రి, జంగారెడ్డిగూడెం లో ఓ మైనర్ బాలిక రజిత శ్రీ రేణుక, మైనర్ బాలుడు ఉదయ్ రాహుల్ పై వికృత దాడికి వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి జెట్టి గురునాథరావు ఖండించారు

2,2,2025 రోజున జంగారెడ్డిగూడెం స్థానిక వంద పడకల ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మైనర్ బాలుడు రాహుల్ బాలిక రేణుకలను అతి క్రూరంగా హింసించి బాధించి చిత్ర హింసలకు గురిచేసి చిన్న బిడ్డలని చంపేయాలని చూసిన నల్ల వెలుగుల పవన్ కుమార్, గానాల శారద లపై చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వం కట్టిన శిక్షించాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి జెట్టి గురునాధరావు డిమాండ్ చేశారు. అవసరమైతే చట్ట సవరణ చేసి వీరికి ఇట్లాంటి వారికి కఠినమైన సురశిక్ష విధించాలని వారు చేసింది క్షమించరాన్ని నేరమని వెంటనే వారిని అరెస్టు చేసి అమలు చేయాలన్నారు. చిన్న బిడ్డలను ఎవరు హింసించి శత్రువులు గురిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా శిక్షలు ఉండాలని ఆయన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ముప్పిడి శ్రీనివాసరావు, వైఎస్ఆర్సిపి నాయకులు సీనియర్ నాయకులు బత్తిని చిన్న, జంగారెడ్డి, వార్డు కౌన్సిలర్ అయినాల వెంకటరమణ, ఇంకేమి శెట్టి మల్లిబాబు, వీరవల్లి సోమేశ్వరరావు, అమీర్ గగ్గాల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డాలర్‌తో పోలిస్తే ఆల్ టైం కనిష్టానికి రూపాయి

తొలి అడుగు : అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల పలు దేశాలపై సుంకాల విధింపు నిర్ణయాల కారణంగా కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ క్రమంలోనే ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య యుద్ధం ఆందోళనలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే భారత స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో 2025 ఫిబ్రవరి 3న భారత రూపాయి డాలర్‌తో పోలిస్తే 87.29కి పతనమైంది. ఈ క్రమంలో అత్యంత కనిష్ట స్థాయికి చేరుకుంది. ట్రంప్ అధిక సుంకాల విధింపులు, అమెరికా డాలర్‌కు ఉన్న అధిక డిమాండ్ వల్ల ఇది జరిగిందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.

ట్రంప్ బెదిరింపులు.. ట్రంప్ సుంకాల బెదిరింపులు ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల కరెన్సీలను ప్రభావితం చేశాయి. దీంతో డాలర్‌కు పెరిగిన డిమాండ్ కారణంగా రూపాయి మరింత పతనమైంది. ముఖ్యంగా చమురు దిగుమతులు, డాలర్ క్రయవిక్రయాల నేపథ్యంలో అమెరికా డాలర్ సూచిక వృద్ధి చెందడం వల్ల భారత రూపాయి మరింత బలహీనంగా మారింది. రూపాయి విలువ 87.29 వద్ద ప్రారంభమైంది. ఇది శుక్రవారం ముగింపుతో పోలిస్తే 67 పైసలు తగ్గింది. ఇక డాలర్ విషయానికి వస్తే ఇండెక్స్ 109.77 వద్ద ట్రేడవుతోంది, ఇది గతంతో పోలిస్తే 1.30 శాతం పెరిగింది.



# సంపాదకీయం

వృద్ధులను పట్టిపీడిస్తున్న వాపు

కీళ్ళ వాపులు, నొప్పుల ప్రమాదకర సమస్య వృద్ధాప్యానికి శాపంగా మారుతున్నది. ఇలాంటి దీర్ఘకాలిక ఆటో–ఇమ్యూన్ (శరీర వ్యాధినిరోధక వ్యవస్థ తన శరీర కణజాలంపై దాడి చేయడం) అనారోగ్య రుగ్మతను "రుమటాయిడ్ ఆర్థరైటిస్" లేదా "కీళ్ళవాతం, కీళ్ళ నొప్పులు, కీళ్ళ వాపులు"గా పేర్కొనడం జరుగుతుంది. ఈ కీళ్ళకు(జాయింట్స్) సంబంధించిన రుగ్మతకు ఖచ్చితమైన చికిత్స ఏదీ లేనప్పటికి సమయానుకూలంగా సరైన జాగ్రత్తలు తీసుకొన్నపుడు గణనీయ ఉపశమనం కలుగుతుంది. రుమటాయిడ్ ఆర్థరైటిస్ అనారోగ్యం ఫలితంగా కీళ్ళ వాపులతో తీవ్రమైన కీళ్ళనొప్పులు కలిగి, వైకల్యంతో పాటు ఎముకల ఎరోజన్ లేదా కోత జరుగుతూ, శరీరానికి పాకుతూ అనేక రకాల అనారోగ్య సమస్యలకు దారి తీస్తుంది. రుమటాయిడ్ ఆర్థరైటిస్ ముదురుతూ గుండె, మూత్రపిండాలు, కండరాలు, ఊపిరితిత్తులు, ఎముకల సమస్యలకు దారి తీస్తుంది. ఖచ్చితమైన చికిత్స అందుబాటులో లేకపోవడం వల్ల సరైన జీవనశైలి, వైద్య సలహాలతో రుమటాయిడ్ ఆర్థరైటిస్ వ్యాధి నుంచి ఉపశమనం పొందవచ్చు. జన్యు, పర్యావరణ, హార్మోనల్, స్థూలకాయం, జీవనశైలి, ఆహారపు అలవాట్లు ప్రభావాలు లాంటి పలు కారణాలతో రుమటాయిడ్ ఆర్థరైటిస్ రోగం వస్తుంది. ఊ వ్యాధి ముదిరితే చివరకు శస్త్ర చికిత్స కూడా చేయడం గమనిస్తున్నాం.

1858లో ఆల్ఫ్రెడ్ బి. గర్రోడ్ గుర్తించిన రుమటాయిడ్ ఆర్థరైటిస్ రోగానికి కొంత కాలం ఎలాంటి ఉపశమన వైద్యం అందుబాటులోకి రానప్పటికీ, 1949లో పెయిన్ కిల్లర్స్ రాకతో కొంత ఉపశమనం కలుగుట, 1988లో 'మెథోట్రెక్జేట్' చికిత్స కూడా ప్రారంభమైంది. తాత్కాలిక ఉపశమనం కలిగినప్పటికీ కొంత కాలానికి తిరిగి ఇదే సమస్య తీవ్రం కావడం కూడా గమనిస్తున్నాం. 2011లో రుమటాయిడ్ ఆర్థరైటిస్ రోగులు ఏకమై "రుమటాయిడ్ పేషంట్ ఫౌండేషన్" అనే వేదికను ఏర్పాటు చేసి ఈ వ్యాధి పట్ల అవసరమైన శాస్త్రీయ అవగాహన కలిగించడం ప్రారంభమైంది. ఇదే క్రమంలో 2013 నుంచి 02 ఫిబ్రవరి రోజున ప్రపంచవ్యాప్తంగా "రుమటాయిడ్ ఆర్థరైటిస్ అవగాహన దినం (కోళ్ళవాపులు, నొప్పుల అవగాహన దినం)" పాటిస్తూ, ఆ వ్యాధిగ్రస్థులకు అవగాహన కలిగించాలని నిర్ణయించడం హర్షదాయకం. ఏ వయస్సు వారికైనా వచ్చే అవకాశం ఉన్న రుమటాయిడ్ ఆర్థరైటిస్ వ్యాధి 20 – 50 ఏండ్ల వారికి తరుచుగా కనిపిస్తుంది. పురుషుల కన్న మహిళలకు 2.5 శాతం అధికంగా రుమటాయిడ్ ఆర్థరైటిస్ వస్తుందని గమనించారు. భారతదేశంలో దాదాపు ఒక శాతం (వెయ్యి మందిలో పది మందికి) జనాభాను రుమటాయిడ్ ఆర్థరైటిస్ బాధిస్తున్నది. రుమటాయిడ్ ఆర్థరైటిస్ రోగుల తీసుకోవలసిన జాగ్రత్తల్లో తగు వ్యాయామాలు(నడక/ధ్యానం/యోగా/పెంపుడు జంతువులతో గడపడం/నచ్చిన సంగీతం వినడం), సమయానుకూలంగా మధ్య మధ్య విశ్రాంతి తీసుకోవడం, కూరగాయలు/పండ్లు/నట్స్/తృణధాన్యాలు/ఆలివ్ ఆయిల్ లాంటి ఆహారం తీసుకోవడం, పరిమిత ఆల్కహాల్ సేవనం(దాదాపు 60 ఎంఎల్), పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండడం, ఒత్తిడిని తగ్గించే ప్రాణాయామాలు, నొప్పి కలుగుతున్న భాగాల్లో వేడి తాపడం పెట్టడం, వాపులు ఉన్న ప్రదేశాల్లో ఐస్ లాంటి చల్లటి గుడ్డలతో ఉపశమనం పొందడం, వైద్యుల సూచనలు తీసుకోవడం, శరీర బరువును నియంత్రణలో ఉంచుకోవడం, వంట చేస్తున్నపుడు నిలబడకుండా స్టూల్‌పై కూర్చొని పని చేయడం, గంటల తరబడి కూర్చొని పని చేయకుండా మధ్య మధ్య లేచి నడవడం, ఎప్పుడూ ఇంట్లో కూర్చోకుండా కొంత సమయం బయట గడపడం, సురక్షితంగా ప్రయాణాలు కూడా చేయడం, కుటుంబ సభ్యులతో సరదాగా గడపడం, నిద్రకు తగు సమయం ఇవ్వడం, స్వయం నియంత్రణతో ఉండడం లాంటి జాగ్రత్తలతో గణనీయంగా ఉపశమనం పొందవచ్చు. సాధారణంగా వృద్ధుల్లో అధికంగా కనిపించే రుమటాయిడ్ ఆర్థరైటిస్ వ్యాధి పట్ల రోగులు, రోగి సంబంధీకులు, కుటుంబ సభ్యులు, వైద్య సిబ్బంది, కేర్ టేకర్స్, పౌర సమాజం పూర్తి అవగాహనను కలిగి రాకుండా జాగ్రత్త పడడంతో పాటు పెరగకుండా చూసుకోవడం జరగాలి. ఎలాంటి చికిత్స లేకపోవటంతో జాగ్రత్తలే మన ముందున్నా మార్గాలని గుర్తించి అడుగులు ముందుకు వేద్దాం, కీళ్ళ నొప్పులు, వాపులకు చరమగీతం పాడుదాం.

# రుతుసంబంధ వసంత పంచమి

తొలిఅడుగు డెస్క్ : 'వసంత పంచమి'గా పిలువబడే మాఘ శుద్ధ పంచమి ప్రధానంగా రుతు సంబంధ పర్వదినం. ఈదినమే చదువుల తల్లి "సరస్వతి జయంతి" గా కొన్నిచోట్ల భావించ బడుతుంది. దీనిని "సరస్వతి పూజా దినంగా, శ్రీపంచమి, మదన పంచమి, రతి కామ దమనోత్సవ పర్వదినం"గా పంచాంగ కర్తలు పరిగణిస్తారు. వసంత పంచమి నామాన్ని బట్టే దీనిని రుతు సంబంధమైనదిగా భావించవచ్చు. మకర సంక్రాంతి తరువాత ఉత్తరాయణం ప్రారంభం అవుతుంది. ఆకాలంలోనే క్రమంగా వసంత రుతు లక్షణాలైన చెట్లు చిగుర్చడం, పూలు పూయడం కనిపిస్తుంది. మాఘ మాసమే వసంత రుతువుకు ఆరంభమనే వాదనకూడా ఉంది. వసంతోత్సవారంభానికి వసంత పంచమినే కొందరు పంచాంగ కర్తలు ఉదహరిస్తారు. రాగల వసంత రుతువుకు శిశిరంలోనే స్వాగతించే పండుగ ఇది. ఈనాటి కృత్యాలలో నూతన వస్త్రధారణం, తైల స్నానాలు ప్రధానాలని చెప్పబడింది. నూతన వస్త్ర ధారులై, బుక్కా, వసంతం చల్లుకునే పండుగ అయినందునే వసంత పంచమి అని నామాంకితమైంది. "నవాన్న భక్షణ దినం"గా, సంక్రాంతికి వచ్చే ధాన్యాన్ని ఈ రోజు అన్నం వండి కులదేవతలకు నివేదించి తినే ప్రాచీన ఆచారమూ కొన్ని ప్రాంతాలలో ఉన్నది. ప్రాచీన కాలంలో "రోమనులు" కూడా "వసంత రుతు పండుగ"ను ఇదే రోజు, ఇదే మాదిరిగా చేస్తుండే వారని పేర్కొనబడింది. బ్రహ్మవైవర్త పురాణంలో.. ప్రకృతి ఖండంలో నాలుగో అధ్యాయంలో అన్ని శక్తులలో ప్రధానమైన శక్తిగల సరస్వతిని వసంత పంచమినాడు పూజించాలని చెప్పబడింది. కనుక వసంత పంచమి "విద్యారంభ దినం". జ్ఞానప్రాప్తి కోసం సరస్వతిని ఆరాధించమని బ్రహ్మవైవర్త పురాణం చెప్తోంది. విద్యకు అధిదేవతయైన సరస్వతిని మాఘ మాసమందు తాటియాకులు, గంటము, గ్రంథము లాది విద్యాసాధనములను దేవి ఎదుట ఉంచి, గంధ పుష్పాదులతో గ్రంథ రచన ప్రారంభ సమయంలో పూజించే ఆచారం ఉండినట్లు సురవరం ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. "యాకుందేందు తుషార హార ధవళా యా శుభ్ర వస్త్రాన్వితా యా వీణావరదండ మండిత కరా యా శ్వేత పద్మాసనా, యా బ్రహ్మాచ్యుత శంకర ప్రభృతిభి దేవై సదా పూజితా, సామాంపాతు సరస్వతీ, భగవతీనిశ్శేష జడ్యా పహః" శ్లోక పఠనంతో పిల్లల చదువు ప్రారంభం అవుతుంది. సరస్వతీదేవి అహింసాదేవి. ఆయుధాలు ఏమీ ధరించని దేవత. తెల్లటి పద్మం మీద సరస్వతి నిల బడి ఉన్నట్లు, ఒక కాలు నిలువుగాను, మరొక కాలు దానిమీద అడ్డంగాను ఉంచుకుని, ఒక చేత వీణ మరొక చేత పుస్తకము ధరించి ఉన్నట్లు పద్మ పురాణ లిఖితం. తెల్లటి బట్టలు ధరించి, తెల్లటి పూలు, తెల్ల పూసల కంఠహారం, దానిపై తెల్లగంధం పూత తెల్లని వీణాపాణితో కూడిన ప్రశాంత, శాంతి దేవత సరస్వతి. పూజా సందర్భంలో చదువుకు, వ్రాతకు సంగీతానికి సంబంధించిన పరికరాలను ఆమె ముందుంచడం అనవాయితీ. సర్వవిద్యలకూ ఆధారమైన వాగ్దేవి చెంత పుస్తకాలు, కలాలు ఈ రోజున ఆరాధిస్తారు. "మాఘ శుక్ల పంచమ్యాం విద్యారంభే దినేపి చ పూర్వేహ్ని సమయం కృత్యా తత్రాహ్న సంయుతః రుచిః...'వసంత పంచమి రోజున ప్రాతఃకాలంలో సరస్వతీదేవిని పూజించి విద్యారంభం చేయాలని చెప్పబడింది. మేధ, ఆలోచన, ప్రతిభ, ధారణ, ప్రజ్ఞ, స్ఫురణ శక్తుల స్వరూపమే శారదాదేవి. సరస్వతి ఆరాధన వల్ల వాక్శుద్ధి కలుగుతుంది. చదువుల తల్లి కృపతో సద్బుద్ధినీ పొందుతారు. పసుపు పచ్చని బట్టలు ధరించి, సరస్వతికి రోజంతా పూజలు నిర్వహిస్తూ, కీర్తనలు పాడడం సనాతన సాంప్రదాయం. ఈనాడే రతీదేవి కామదేవత పూజ చేసినట్లు, రుతురాజు వసంతునికి కామ దేవుడు మంచి మిత్రుడైనట్లు, కనుక ఈనాడు "రతీ మన్మధ, వసంతుల పూజలు" చేయాలని పురాణ కథనం. రతీ మన్మథులను పూజించి మహోత్సవ మొనరించవలెనని, దానములు చేయవలెనని, దీని వలన మాధవుడు (వసంతుడు) సంతోషించునని నిర్ణయామృతకారుడు పేర్కొన్నాడు. రుగ్వేదంలో ప్రధానంగా గ్రీష్మ, శారద వసంత కాలాలు మూడే పేర్కొనబడినాయి. వసంత పంచమి నాటికే మామిడి తదితర చెట్లు బాగా చిగురించి, పుష్పిస్తాయి. పనస మొదలైనవి పైరు గాలికి పిందెలుగా మారుతాయి. శీతాకాలపు పడిశాలు దగ్గులాంటి రుగ్మతలు క్రమంగా తగ్గుతాయి.

# జీవవైవిధ్య కేంద్రాలు.. చిత్తడి నేలలు

తొలిఅడుగు డెస్క్ : సముద్రం, నది, ఇతర నీటి వనరుల తీర ప్రాంతాలలో లోతు తక్కువ వుండి ఎక్కువ కాలం నీటి నిల్వ వుండే భూములను చిత్తడి నేలలు అంటారు. మంచి నీటి సరస్సులు, ఉప్పునీటి సరస్సులు, మడ అడవులున్న తీర ప్రాంతాలన్నీ చిత్తడి నేలలే. ఎగువ ప్రాంతంలోని భూములు అలల తాకిడికి దెబ్బ తినకుండా ఈ చిత్తడి నేలలు అడ్డు కట్ట వేస్తాయి. అరుదైన మొక్కలకు, పక్షులకు, జంతువులకు, చేపలు గుడ్లు పెట్టడానికి ఈ చిత్తడి నేలలు చాల అనుకూలం. సమీప నీటి నాణ్యతను పెంచడం లోను, కాలుష్య కారకాలను గ్రహించడం లోను చిత్తడి నేలలు ప్రాధాన్యతను పోషిస్తాయి. మానవుల తప్పిదాలతో పర్యావరణానికి చాల హాని కలుగు తున్నది. అలాగే చిత్తడి నేలలకు కూడా మినహాయింపు లేకుండా పోతున్నది. ఫలితంగా హాని జరుగు తున్నది. ప్రజలు వ్యవసాయ అవసరాలకు ఈ భూములను ఆక్రమించు కొని రసాయన ఎరువులకు వాడడం వల్ల.... నివాస యోగ్యానికి ఈ నేలలను పూడ్చడం తోను, చిత్తడి నేలలు విధ్వంసానికి గురవు తున్నాయి. ప్రభుత్వం పరిశ్రమల కొరకు చిత్తడి నేలలను కేటాయిచడంలో అవి మరింత విధ్వంసానికి గురవు తున్నాయి. చిత్తడి నేలల పరిరక్షణకు 1971, ఫిబ్రవరి రెండవ తేదీన ఇరాన్ లోని రాంసార్ లో ఒక అంతర్జాతీయ సదస్సు జరిగింది. అప్పుడు తీసుకున్న ఉమ్మడి ఒప్పందం పై 164 దేశాలు సంతకం చేశాయి. దాన్నే "రాంసార్ ఒప్పందం" అంటారు. చిత్తడి నేలల పరిరక్షణకు ఈ ఒప్పందంలో కొన్ని ప్రమాణాలను నిర్దేశించారు. భారత దేశం కూడా ఈ ఒప్పందం పై సంతకం చేసింది. చిత్తడి నేలలు జీవ వైవిద్యానికి కేంద్రాలు. ఈ ప్రదేశాలలో చాలా జల చర, ఉభయ చర జీవులు... మొక్కలు, జంతువులు ఉంటాయి. చిత్తడి నేలలు ముఖ్యంగా నదీ పరీవాహక ప్రదేశాలు, సముద్ర తీర ప్రాంతాల కు సమీపంగా ఉంటాయి. ఇవి నదుల గుండా వచ్చే కాలుష్య కారక పదార్థాలను, తమలో ఇముడ్చు కుంటాయి. సముద్ర భారీ అలల నుండి సునామీల నుండి తీర ప్రాంతాలను రక్షిస్తాయి. అదే విధంగా నదుల వరదల నుండి కాపాడుతాయి. సముద్ర ప్రాంతాలు, నదీ తీరాలు, చెరువులు, సరస్సులు, నీటి ముంపు ప్రాంతాలు, తీరాల సమీపంలోని ఉప్పునీటి కయ్యలు, మడ అడవులు, మానవ నిర్మిత చేపల చెరువులు, వరి పొలాలు, సాగునీటి ఆనకట్టలు వంటివి చిత్తడి నేలల కోవకు చెందుతాయి. మానవాళి మనుగడకు ఈ నేలలు ఎంతో కీలకం. అయితే మానవుడు తన ఆవాసాల కోసం ఇలాంటి చిత్తడి నేలలను పూడ్చి గృహాలు నిర్మించడం వల్ల చిత్తడి నేలలు కనుమరుగు అవుతున్నాయి. దీనికి ఉదాహరణ ముంబై , కోల్ కత వంటి నగరాలు. దీని వల్ల బయో డైవర్సిటీ తీవ్రంగా నష్టపోతుండటం జరుగుతున్నది. ఈ క్రమంలో 1971 ఫిబ్రవరి 2 వ తేదీన ఇరాన్ దేశం లోని "రాంసార్" పట్టణంలో చిత్తడి నేలల సంరక్షణకు ఒక సదస్సు జరగగా, అన్ని దేశాలు చిత్తడి నేలలను రక్షించడానికి అంగీకరించాయి. అప్పటి నుండి ఫిబ్రవరి 2 వ తేదీని ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవంగా జరుపు కుంటున్నారు. చిత్తడి నేలల అవసరాన్ని తెలియజెప్పి, సమాజాన్ని చైతన్య పరచడం ద్వారానే వాటిని పరిరక్షించు కోవడం సాధ్యమవుతుంది. అందుకోసం వివిధ స్థాయుల్లో అవగాహన కల్పించాలి. విద్యార్థులకు పాఠ్యాంశంగా చేయాలి. విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. సాగునీరు, వ్యవసాయ, మత్స్య, అటవీ ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో చిత్తడి నేలల పరిరక్షణకు కృషి చేయాలి. గడచిన యాభయ్యేళ్ల కాలంలో చిత్తడి నేలల్లో సుమారు 60 శాతం మత్స్య సంపద, పక్షులు, క్షీరద సంతతి, సరీసృపాలు, ఉభయ చరాలు ఇప్పటికే అంతరించినట్లు పరిశోధనలు తెలుపు తున్నాయి. ఇకనైనా మేల్కొని, ఇంకా అంతరించి పోకుండా కాపాడుకోవడానికి ప్రభుత్వాలు చర్యలు చేపట్టాల్సి ఉంది.





# వ్యాధుల నివారణకు బేరీపండు రామబాణం..!

**తొలిఅడుగు, ఆరోగ్యం :** పియర్ ఫ్రూట్, దీనినే బేరీపండు అని కూడా పిలుస్తారు. ఈ పండు రుచిని అందరూ ఇష్టపడతారు..కేవలం రుచిలో మాత్రమే కాదు.. ఈ పండులోని పోషకాలు ఆరోగ్యానికి దివ్యౌషధంగా పనిచేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పియర్ ఫ్రూట్‌గా లేదంటే, జ్యూస్ కూడా తీసుకోవచ్చు. అయితే, పియర్‌ను తొక్కతో సహా తినేయటం వల్ల ఆరు రెట్లు ఎక్కువ పాలీఫెనాల్స్ ఉంటాయని చెప్తారు. ఫైబర్ అధికంగా ఉండే పియర్ తీసుకోవడం వల్ల బరువు అదుపులో ఉంటుంది. బేరిని రోజూ తీసుకుంటే ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో తెలుసుకుందాం. పియర్స్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది ప్రేగు కదలికలో సహాయపడుతుంది. మలబద్ధకంతో బాధపడుతుంటే, వారానికి రెండు మూడు సార్లు పియర్ ఫ్రూట్ లేదంటే జ్యూస్ తాగిన కూడా మంచిది ఫలితాలు పొందుతారని చెబుతున్నారు. పియర్స్‌లో రాగి సమృద్ధిగా ఉంటుంది. ఇది థైరాయిడ్‌ను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇందులోని పోషకాలు థైరాయిడ్ రోగులకు మేలు చేస్తాయి.



విటమిన్-డీ3, విటమిన్-డీ6 బేరిలో తగినంత పరిమాణంలో ఉంటాయి. ఇది మెదడు అభివృద్ధికి సహాయపడుతుంది. పియర్‌ఫ్రూట్‌ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మెదడు ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో ఫైబర్, ప్రోటీన్లు పుష్కలంగా ఉంటాయి. బరువు తగ్గాలనుకునే వారు క్రమం తప్పకుండా పియర్ ఫ్రూట్స్‌ని రోజువారీ ఆహారంలో చేర్చుకోవటం వల్ల మంచి ఫలితం ఉంటుందని చెబుతున్నారు. ఈ పండు మలబద్ధకం, మధుమేహం సమస్యలకు దివ్యౌషధంగా పనిచేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇది చర్మం, జుట్టుకు కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పియర్‌లో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇందులో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది అధిక రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఒక పియర్‌లో 6 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఇది మీ రోజువారీ అవసరంలో 21 శాతం. పియర్‌లో పెక్టిన్ పుష్కలంగా ఉంటుంది. ఇది కడుపు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఈ పండు మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తుంది. పియర్ యొక్క తొక్కలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి ఈ పండును పొట్టు తీయకుండా తినడం మంచిది.

# నువ్వుల పాలు ఎప్పుడైనా తాగారా..?

**తొలిఅడుగు, ఆరోగ్యం :** మనలో చాలా మందికి సోయా పాలు, బాదం పాల గురించి తెలుసు. కానీ నువ్వులతో చేసే పాల గురించి తెలుసా..? అవేనండి సీసేమ్ సీడ్స్ తో చేసే పాల గురించి తెలుసా..? కొంతమందికి తెలిసి ఉంటుంది. కొందరికి తెలియదు. తెలియని వారి కోసమే ఈ రెసిపీ. నువ్వుల పాలు ఎప్పుడైనా తాగారా..? సోయా పాలు, బాదం పాలు గురించి ఎవ్వరిని అడిగినా టక్కున చెప్పేస్తారు. కానీ నువ్వులతో చేసే పాల గురించి చాలా తక్కువ మందికి తెలుసు. మామూలుగా అయితే నువ్వులతో నూనెను తీస్తారు. అలాగే లడ్డు, పలు రకాల స్వీట్లు తయారు చేస్తారు. కానీ నువ్వులతో పాలు కూడా తయారు చేయవచ్చు. ఈ పాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇందులో సాధారణ పాల కంటే ఎక్కువ ప్రోటీన్, కాల్షియం, ఐరన్, ఫైబర్, విటమిన్లు, ఇతర పోషకాలు పుష్టిగా ఉంటాయి. నువ్వులతో చేసే పాల గురించి పూర్తి వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.

కావాల్సిన పదార్థాలు
తెల్ల నువ్వులు - 1 కప్పు
వాటర్ - 1/2 కప్పు
వెన్నల పౌడర్ - 3 స్పూన్లు
తేనె - 1 స్పూన్

తయారీ విధానం: ముందుగా తెల్ల నువ్వులను ఒక గిన్నెలో వేసి బాగా కడిగి వాటర్ పోసి 2 నుండి 3 గంటల పాటు నానబెట్టాలి. తర్వాత నువ్వులను మిక్సీలో వేసి కొద్ది కొద్దిగా వాటర్ వేస్తూ బాగా రుబ్బుకోవాలి. ఇప్పుడు పాలను వేరు చేసి కొంచం వెన్నల పౌడర్, తేనె వేసి బాగా




కలపాలి. అంతే నువ్వుల పాలు సిద్ధం అయ్యాయి. ఆరోగ్య ప్రయోజనాలు: నువ్వుల పాలలో కాల్షియం, మెగ్నీషియం అధికంగా ఉంటాయి. ఇవి ఎముకలను బలంగా చేస్తాయి. ఈ పాలలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. పైగా శరీరంలో చెడు కొలెస్ట్రాల్ను తగ్గిస్తుంది. వీటిలోని యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో వాపును తగ్గించి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఈ పాలు మంచి కొలెస్ట్రాల్ను పెంచి, చెడు కొలెస్ట్రాల్ను తగ్గిస్తుంది. చర్మానికి యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలను అందించి చర్మాన్ని మృదువుగా ఉంచుతుంది. జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. పైగా మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తుంది. దీంట్లో ఉండే పోషకాలు రోగనిరోధక శక్తిని పెంచి శరీరాన్ని బలపరుస్తాయి. షుగర్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది.

# ఉప్పు విషంతో సమానమా!




**తొలిఅడుగు, ఆరోగ్యం :** ఉప్పు పెను ముప్పుగా మారుతోంది.. ఎన్నో సమస్యలకు, జబ్బులకు కారణమవుతుంది.. అందుకే.. ఉప్పు విషంతో సమానమని.. ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. ఈ క్రమంలోనే.. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఉప్పు విషయంలో కొన్ని మార్గదర్శకాలను విడుదల చేసింది.. ఉప్పు ఆరోగ్యాన్ని ఎలా దెబ్బతీస్తుంది..? ఉప్పు పెను ముప్పుగా మారుతోంది.. ఉప్పు ఎక్కువగా తినడం వల్ల ఆరోగ్యంపరంగా చాలా సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది.. ఒక్కోసారి ప్రాణాంతకం కూడా కావొచ్చు.. ఉప్పు అధికంగా తినడం వల్ల హైబీపీ, గుండె జబ్బుల నుంచి చర్మ సమస్యల వరకు ఎన్నో జబ్బుల ప్రమాదం పెరుగుతుంది.. ఈ క్రమంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. సోడియం ఉప్పును తక్కువగా తినాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ విజ్ఞప్తి చేసింది. ఆహారంలో సాధారణ టేబుల్ సాల్ట్ కాకుండా పొటాషియం ఉన్న తక్కువ సోడియం సాల్ట్ వాడాలని చెబుతోంది. ఈ సిఫార్సు పెద్దలు, ఆరోగ్యకరమైన వ్యక్తుల కోసం మాత్రమేనని.. గర్భిణులు, పిల్లలు, కిడ్నీ సమస్యలు ఉన్నవారు సాధారణ ఉప్పునే తినాలని సూచించింది.. వారు తక్కువ సోడియం ఉప్పు తినకూడదు. ఉప్పు ఎక్కువ గాని, తక్కువ గాని వాడకూడదు. ఇలా చేస్తే.. లోబీపీ.. హైబీపీ (బ్లడ్ ప్రెజర్) సమస్యను ఎదుర్కోవాల్సి ఉంటుంది.. ఇది సమతుల్య పరిమాణంలో తీసుకోవాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, ఒక వ్యక్తి రోజుకు 5 గ్రాముల ఉప్పు తినాలి.. కానీ భారతీయులు సగటున రోజుకు 10 గ్రాముల ఉప్పు తింటారు. అదనపు ఉప్పు తీసుకోవడం వల్ల శరీరంలో సోడియం పరిమాణం పెరుగుతుంది.. ఇది అనేక శారీరక సమస్యలను కలిగిస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సులను పాటించాలని భారత ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. డబ్ల్యూహెచ్‌ఓ మార్గదర్శకాలు భారతీయులకు మరింత ఉపయోగకరంగా ఉన్నాయని నిపుణులు అంటున్నారు. ఎందుకంటే భారతీయులకు ఉప్పు విడిగా తినే అలవాటు ఉంది. భారతీయులు చాలామంది తినే ముందు ఉప్పు డబ్బాతో టేబుల్ వద్ద కూర్చుంటారు.. సరిపోలేదంటూ ఆహారంలో ఉప్పు చల్లుకుని.. ఎక్కువగా తింటారు.. అటువంటి పరిస్థితిలో, ఆరోగ్య సంస్థ ఈ నిర్ణయం భారతీయులకు ముఖ్యమైనదని.. ప్రజలు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచిస్తున్నారు.

# కివి పండు కాదు అమృతం..!



**తొలిఅడుగు, ఆరోగ్యం :** ఆరోగ్యానికి మేలు చేసే ఆహారాల్లో కివి పండ్లు ముఖ్యమైనవి. వీటిల్లో విటమిన్ సి, విటమిన్ కె, విటమిన్ ఇ, ఫోలేట్, పొటాషియం, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పండును రోజుకొక్కటి తినడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. కివీ పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఒక్క మాటలో చెప్పాలంటే ఇది పోషకాల గని. కివీ పండులో విటమిన్ సి, విటమిన్ కె, విటమిన్ ఇ, ఫోలేట్, పొటాషియం, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పండును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అలాగే చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇది బరువు తగ్గడంలో కూడా సహాయపడుతుంది. వీటితోపాటు అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. కివీ పండ్లను రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల కలిగే ఇతర ప్రయోజనాలు ఇక్కడ తెలుసుకుందాం.. కివీ పండులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. కాబట్టి ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి, ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి, శరీర కణాలను దెబ్బతినకుండా కాపాడటానికి సహాయపడుతుంది. అంతే కాకుండా కివీ పండులో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రిస్తుంది. ఈ పండ్లలో ఉండే పీచు, యాంటీ ఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. కివీ పండ్లలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మలబద్ధకాన్ని నివారిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా ఈ పండులో ఆక్టినిడిన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది ప్రోటీన్లను విచ్ఛిన్నం చేయడంలో సహాయపడుతుంది. జీర్ణక్రియను సులభతరం చేస్తుంది. కివీ పండులోని న్యూరోట్రాన్స్మిటర్ సెరోటోనిన్ నిద్రను ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం కివీ పండు తినడం వల్ల నిద్ర నాణ్యత మెరుగుపడుతుంది. నిద్రలేమి ఇది మంచి ఎంపిక. కివీ పండులోని విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు.. ఆస్తమా లక్షణాలను తగ్గించడంలో సహాయపడతాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం.. కివీ పండు తినడం వల్ల శ్వాసకోశ సమస్యలు, దగ్గు తగ్గిస్తుంది. కివీ పండ్లలో యాంటీఆక్సిడెంట్లు, ఇతర ఫైటోకెమికల్స్ కూడా ఉంటాయి. ఇవి క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడంలో సహాయపడతాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం, కివీ పండ్లను తినడం వల్ల కొన్ని రకాల క్యాన్సర్లు వచ్చే ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. కివీ పండులో కేలరీలు తక్కువ, ఫైబర్ అధికంగా ఉంటుంది. బరువు తగ్గాలని లేదా అదే బరువును కొనసాగించాలని ప్రయత్నిస్తున్న వారికి ఇది మంచి ఆహారం.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# పెళ్లి తరువాత ఫస్ట్ ప్రాజెక్ట్ స్టార్ట్ చేసిన మెగా కోడలు..



తొలిఅడుగు, ,సినిమా : మెగా హీరో వరుణ్ తేజ్ అందాల భామ లావణ్య త్రిపాఠిని ప్రేమించి పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. హీరోయిన్ లావణ్య అందాల రాక్షసి సినిమాతో హీరోయిన్ గా అడుగుపెట్టింది. హనురాఘవపుడి దర్శకత్వం వహించిన ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సినిమాలో లావణ్య తన అందం, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది.ఇక ఈ సినిమా తర్వాత వరుసగా అవకాశాలు అందుకుంది ఈ చిన్నది. కానీ అనుకున్నంత గుర్తింపు తెచ్చుకోలేకపోయింది. ఇక ఈ అమ్మడు మెగా హీరో వరుణ్ తేజ్ ను ప్రేమించి పెళ్లాడింది. ఈ ఇద్దరూ కలిసి మిస్టర్, అంతరిక్షం సినిమాలు చేశారు. మిస్టర్ సినిమా సమయంలో ఈ ఇద్దరూ ప్రేమలో పడ్డారు. చాలా కాలం ఈ ఇద్దరూ తమ ప్రేమను సీక్రెట్ గా ఉంచారు. ఎంగేజ్ మెంట్ కూడా సైలెంట్ గానే చేసుకున్నారు. అలాగే పెళ్లి కూడా విదేశంలో చేసుకున్నారు. ఆ తర్వాత సుమారు ఏడాదిపాటు సినిమాలకు గ్యాప్ ఇచ్చింది లావణ్య. అయితే ఈ చిన్నది సినిమాలకు గుడ్ బై చెప్పేసిందని అంతా అనుకున్నారు. కానీ ఇప్పుడు పెళ్లి తర్వాత తొలి సినిమాను అనౌన్స్ చేసింది. లావణ్య ప్రధాన పాత్రలో తెరకెక్కనున్న సినిమా 'సతీ లీలావతి'. దుర్గాదేవి పిక్చర్స్, ట్రియో స్టూడియోస్ పతాకాల సంయుక్త నిర్మాణ సారథ్యంలో ప్రొడక్షన్ నెం. 1గా ఈ సినిమా రూపొందనుంది.

తాజాగా ఈ సినిమా పూజాకార్యక్రమాలతో మొదలైంది. ఈ సినిమాకు తాతినేని సత్య దర్శకత్వం వహిస్తున్నారు. గతంలో ఆయన భీమిలీ కబడ్డీ జట్టు, ఎస్.ఎం.ఎస్(శివ మనసులో శృతి) వంటి సినిమాలను తెరకెక్కించాడు. ఈ సినిమాలో లావణ్యకు జోడిగా దేవ్ మోహన్ నటిస్తున్నాడు. ఈ



సినిమా రొమాంటిక్ డ్రామాగా తెరకెక్కుతుంది. మరి ఈ సినిమా లావణ్యకు ఎలాంటి హిట్ ఇస్తుందో చూడాలి. ఈ సినిమా లావణ్యపెళ్లి తరువాత ఫస్ట్ ప్రాజెక్ట్ స్టార్ట్ చేసిన మెగా కోడలు తర్వాత వరుసగా మరిన్ని సినిమాలు లైనప్ చేయనుందని తెలుస్తుంది.

# నేను సినిమాల్లోకి రావడానికి కారణం ఆమె..




తొలిఅడుగు, ,సినిమా : అందాల భామ నిధి అగర్వాల్ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉంది. బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చిన ఈ చిన్నది ఇప్పుడు తెలుగులో క్రేజీ ఆఫర్స్ ఆ అందుకుంటుంది. యంగ్ హీరోలతో మొదలు పెట్టి ఇప్పుడు స్టార్ హీరోలతో సినిమాలు చేసే రేంజ్ కు ఎదిగింది ఈ వయ్యారి భామ. నాగ చైతన్య నటించిన సవ్యసాచి సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది.తొలి సినిమా ఫ్లాప్ అయినా కూడా ఈ అమ్మడు మంచి మార్కులు కొట్టేసింది. ఆతర్వాత అక్కినేని హీరో అఖిల్ సరసన సినిమా చేసింది. అఖిల్ నటించిన మిస్టర్ మజ్ను సినిమాలో నటించింది. ఈ సినిమా కూడా ఆశించిన స్థాయిలో సక్సెస్ అవ్వలేదు. వరుస ఫ్లాప్స్ పలకరిస్తున్న సమయంలోనే పూరి సినిమాలో ఛాన్స్ అందుకుంది. పూరిజగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఇస్మార్ట్ శంకర్ సినిమాలో ఛాన్స్ అందుకుంది. ఈ సినిమా లో నటనతో పాటు అందంతోనూ ఆకట్టుకుంది ఈ వయ్యారి. ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ అభిమానులను కవ్వించింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా తర్వాత క్రేజీ ఆఫర్స్ అందుకుంది. ఇక ఇప్పుడు ప్రభాస్ రాజా సాబ్, పవన్ కళ్యాణ్ హరిహరవీరమల్లు సినిమాలో నటిస్తుంది. ఈ రెండు సినిమాల షూటింగ్స్ శరవేగంగా జరుగుతున్నాయి.

ఈ రెండు సినిమాల షూటింగ్స్ లో బిజీగా గడుపుతున్న ఈ అమ్మడు తాజాగా చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ బీగా మారాయి. నిధి అగర్వాల్ అంత ఈజీగా హీరోయిన్ అవ్వలేదు. ఎన్నో కష్టాలు భరించింది ఈ అమ్మడు. మొదటి సినిమా సమయంలో దాదాపు రెండేళ్లు సినిమా ఆఫీసుల చుట్టూ తిరిగిందట. తన కష్టాల గురించి ఓ ఇంటర్వ్యూలో నిధి అగర్వాల్ మాట్లాడుతూ.. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె చూసి తాను కూడా సినిమాల్లోకి రావాలనుకున్నా.. ఆమెను ఇన్స్పిరేషన్‌గాతీసుకున్నా.. మొదట్లో ఇంట్లో ఒప్పుకోలేదు. ఆతర్వాత నన్ను ఎంకరేజ్ చేశారు. దాదాపు రెండేళ్ల పాటు ఆఫీసుల చుట్టూ తిరిగాను. ఆఫీసుల చుట్టూ తిప్పించుకొని ఆతర్వాత అవకాశం లేదు అంటూ పంపించేశారు. మైఖేల్ మున్నా సినిమా ఆడిషన్‌కి వెళ్తే దాదాపు 300 మందిలో అదృష్టం బాగుండి నేను సెలక్ట్ అయ్యాను. ఆ సినిమా చూసి నాకు నాగ చైతన్య 'సవ్యసాచి'లో చాన్స్ వచ్చింది అని చెప్పుకొచ్చింది నిధి అగర్వాల్.

# నాగచైతన్య పై న్యాచురల్ బ్యూటీ ప్రశంసలు..

తొలిఅడుగు, ,సినిమా గతేడాది అమరన్ సినిమాతో ప్రేక్షకులను అలరించింది న్యాచురల్ బ్యూటీ సాయి పల్లవి. శివకార్తికేయన్ హీరోగా నటించిన ఈ సినిమా పాన్ ఇండియా లెవల్లో భారీ విజయాన్ని అందుకుంది. ఇందులో ఇందు రెబెకా వర్గీస్ పాత్రలో అద్భుతమైన నటనతో ప్రశంసలు అందుకుంది. ఇక ఈ సినిమా తర్వాత సాయి పల్లవి నటిస్తోన్న లేటేస్ట్ మూవీ తండేల్. డైరెక్టర్ చందు మొండేటి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య హీరోగా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా నుంచి విడుదలైన ట్రైలర్ మరింత క్యూరియాసిటీ పెంచేసింది. ఇక ఇందులోని ప్రతి సాంగ్ సూపర్ హిట్ అయ్యింది. ఇప్పుడు ఎక్కడ విన్నా.. బుజ్జితల్లి, హైలెస్సో పాటలు వినిపిస్తున్నాయి. అందులోనూ లవ్ స్టోరీ తర్వాత మరోసారి సాయి పల్లవి, నాగ చైతన్య జోడి నటిస్తుండడంతో ఈ సినిమా చూసేందుకు ఫ్యాన్స్ ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. కొన్ని రోజులుగా ఈ మూవీ ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. ఆదివారం సాయంత్రం ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ సైతం జరిగిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే.. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సాయి పల్లవి చైతూ యాక్టింగ్ పై ప్రశంసలు కురిపించింది. ఈ సందర్భంగా సాయి పల్లవి మాట్లాడుతూ.. "లవ్ స్టోరీ సినిమాలో చూసిన నాగ చైతన్యకు .. ఇప్పుడు తండేల్ సినిమాకు చూస్తున్న చైతూకు చాలా తేడా ఉంది. జైల్లో ఉన్న సీన్ ముందు షూట్ చేశారు. ఆ తర్వాత నా సీన్ షూట్ చేశారు. చైతూ యాక్టింగ్ చూసిన తర్వాత నేను దర్శకుడికి ఒక మాట చెప్పాను. మనకు ఉన్న స్క్రిప్ట్ కు.. తను చేసిన పెర్ఫార్మెన్స్ కు నేను చేసింది కొంచం తక్కువ అయిపోతుంది. కనుక నా సీన్ లో నా పెర్ఫార్మెన్స్ మరింత బాగా చేయాలి. లేదంటే చైతూ చేసిన ఆ సీన్ కు ఇది మ్యాచ్ కాదని చెప్పాను. ఎందుకంటే నాకు ఆ సీన్.. చైతూ యాక్టింగ్ చూశాకా అలా అనిపించింది" అంటూ చెప్పుకొచ్చింది సాయి పల్లవి.





దీంతో చైతూ యాక్టింగ్ పై మరింత హైప్ పెరిగింది. ఈ సినిమాలో చైతూ ఊరమాస్ లుక్ లో కనిపించనున్నాడు. అలాగే ఇది చైతన్య కెరీర్ లోనే బిగ్గెస్ట్ హిట్ అవుతుందంటూ చాలా నమ్మకంగా ఉన్నారు ఫ్యాన్స్. ఈ సినిమాకు దేవి శ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందించారు. సముద్రంలో సన్నివేశాలు, పాకిస్తాన్ సీక్వెన్స్, సెకండాఫ్ లో సాయిపల్లవి, చైతూ యాక్టింగ్ సినిమాకే హైలెట్ అవుతుందంటున్నారు

# అదికూడా ఐదేళ్ల తర్వాత

తొలిఅడుగు, ,సినిమా స్టార్ బాయ్ సిద్దూజొన్నల గడ్డ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైనప్ చేసి ఆయా షూటింగ్స్ తో జోరుమీదున్నాడు. సిద్దు నటించిన డీజే టిల్లు , టిల్లు స్క్వేర్ సినిమాలు భారీ హిట్స్ గా నిలిచాయి. దాంతో సిద్దు పేరు మారుమ్రోగింది. అంతే కాదు యూత్ లో సిద్దు క్రేజ్ విపరీతంగా పెరిగింది. సిద్దు త్వరలోనే జాక్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఈ సినిమాలో హీరోయిన్ గా బేబీ బ్యూటీ వైష్ణవి చైతన్య హీరోయిన్ గా నటిస్తుంది. ఇదిలా ఉంటే డీజే టిల్లు సినిమా కంటే ముందు సిద్దు కొన్ని సినిమాలో చిన్న చిన్న పాత్రలు చేశాడు. అలాగే హీరోగానూ కొన్ని సినిమాలు చేశాడు. కానీ ఆ సినిమాలు ఈ యంగ్ హీరోకి అంతగా గుర్తింపు తీసుకురాలేదు. లైఫ్ బిఫోర్ వెడ్డింగ్ అనే సినిమాతో సిద్దు హీరోగా పరిచయం అయ్యాడు. బాయ్ మీట్స్ గర్ల్, గుంటూర్ టాకీస్, కృష్ణ అండ్ హిజ్ లీలా, మా వింత గాథ వినుమా వంటి సినిమాల్లో నటించాడు. ఇక ఇప్పుడు ఈ సినిమాల్లో ఓ సినిమా రీ రిలీజ్ కు రెడీ అవుతుంది. సినిమాఓటీటీలోకి వచ్చిన ఐదేళ్ల తర్వాత థియేటర్స్ లో పలకరించడానికి వస్తుంది. ఆ సినిమానే కృష్ణ అండ్ హిజ్ లీలా. ఈ సినిమా ఆసక్తికర కథతో తెరకెక్కింది. ఈ చిత్రాన్ని రవికాంత్ పేరేపు దర్శకత్వం వహించగా సురేశ్ ప్రొడక్షన్స్, వయాకామ్ 18 స్టూడియోస్, సంజయ్ రెడ్డి సంయుక్తంగా నిర్మించారు. ఈ సినిమాలో శ్రద్ధా శ్రీనాథ్, షాలిని వడ్నికట్టి, సీరత్ కపూర్ హీరోయిన్స్ గా నటించారు. ఈ సినిమా అందమైన ప్రేమ కథగా తెరకెక్కింది. ఈ చిత్రానికి శ్రీ చరణ్ పాకాల సంగీతం అందించాడు. కాగా ఈ సినిమా కరోనా కారణంగా లాక్ డౌన్ ప్రకటించడంతో 'ఆహా' ఓటీటీలో 2020, జూలై 4న డైరెక్ట్ గా విడులైంది. ఇక ఇప్పుడు ఈ సినిమాను థియేటర్స్ లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇట్స్ కాంప్లికేటెడ్ అనే పేరుతో ఈ సినిమాను విడుదల చేయనున్నారు. ఫిబ్రవరి 14న ప్రేమికుల దినోత్సవం పురస్కరించుకొని ఈ సినిమాను థియేటర్స్ లో విడుదల చేయనున్నారు.



# ఒక్క వికెట్ పోకుండా 376 స్కోర్ మటాష్..



తొలిఅడుగు, : , రంజీ ట్రోఫీ 2024-25 సీజన్‌లో సర్వీసెస్ జట్టు అద్భుతమైన చరిత్ర సృష్టించింది. ఒడిశాతో జరిగిన మ్యాచ్‌లో ఓపెనర్లు సూరజ్ వశిష్ట్-శుభమ్ రోహిల్లా వికెట్ కోల్పోకుండా 376 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించి ప్రపంచ రికార్డును నెలకొల్పారు.

మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో ఒడిశా 180 పరుగులకు ఆలౌటవ్వగా, సర్వీసెస్ 199 పరుగులకు ఆలౌట్ అయ్యింది. దీంతో తక్కువ స్కోర్లతో సాగిన పోరులో ఒడిశా మూడో ఇన్నింగ్స్‌లో 394 పరుగులు చేసి, సర్వీసెస్‌ను 376 పరుగుల భారీ ఛేదనలోకి నెట్టింది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి సర్వీసెస్ 46/0తో నిలిచింది. చివరి రోజున 85.4 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా సర్వీసెస్ విజయాన్ని ఖాయంచేసింది. ఓపెనర్ వశిష్ట్ 154 పరుగులు (246 బంతుల్లో 15 ఫోర్లు, 1 సిక్స్) చేయగా, రోహిల్లా 209 పరుగులు (270 బంతుల్లో 30 ఫోర్లు) చేసి జట్టును అజేయంగా గెలిపించాడు. ఈ విజయంతో సర్వీసెస్ క్రికెట్‌లో ఓ జట్టు వికెట్ నష్టపోకుండా అత్యధిక లక్ష్యాన్ని ఛేదించిన రికార్డును సాధించింది. అంతకుముందు 1998-99లో సర్గోధ జట్టు లాహౌర్ సిటీని 332/0 స్కోరుతో ఓడించడం అత్యుత్తమ ఛేదనగా ఉండేది. నాలుగో ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టపోకుండా అత్యధిక చేసింగ్ జాబితా 1. 376/0 %-% సూరజ్ వశిష్ట్ (154లి), శుభమ్ రోహిల్లా (209లి) %-% సర్వీసెస్ %జం% ఒడిశా, 2024-25 2. 332/0 %-% అబ్దుల్ బాసిత్ (156లి), నవేద్ లతీఫ్ (162లి) %-% సర్గోధ %జం% లాహౌర్ సిటీ, 1998-99 3. 276/0 %-% బాబీ సింప్సన్ (142లి), నార్మన్ ఓ'నీల్ (133లి) %-% న్యూ సౌత్ వేల్స్ %జం% దక్షిణ ఆస్ట్రేలియా, 1964-65 4. 270/0 %-% బాబీ అబెల్ (120లి), బిల్ బ్రోక్‌వెల్ (132లి) %-% సర్రే %జం% కెంట్, 1900 5. 250/0 %-% వీవీ రిచర్డ్స్ (120లి), డెస్మండ్ హేన్స్ (103లి) %-% వెస్టిండీస్ %జం% ఆస్ట్రేలియా, 1983-84 ఈ అద్భుత విజయంతో సర్వీసెస్ జట్టు రంజీ ట్రోఫీ ఎలైట్ గ్రూప్ %ూ%లో నాలుగో స్థానంలో నిలిచింది. అయితే, వారు క్వార్టర్ ఫైనల్‌కు అర్హత సాధించలేకపోయారు. ఒడిశా ఆరో స్థానంలో నిలిచింది. ఇలాంటి ఘన విజయాలు భారత దేశీయ క్రికెట్ స్థాయిని మరింతగా పెంచుతాయి. సర్వీసెస్ జట్టు చరిత్ర సృష్టించిన ఈ విజయంతో క్రికెట్ ప్రపంచం మరోసారి ఆశ్చర్యానికి గురైంది. ఈ విజయంతో సర్వీసెస్ జట్టు కేవలం రికార్డు స్థాయిలో లక్ష్యాన్ని ఛేదించిందేకాదు, యువ ఆటగాళ్ల ప్రతిభను ప్రపంచానికి చూపించింది. ముఖ్యంగా ఓపెనర్లు సూరజ్ వశిష్ట్, శుభమ్ రోహిల్లా తమ సహనంతో, అద్భుత బ్యాటింగ్‌తో జట్టును అజేయ విజయానికి నడిపించారు. భారీ ఛేదనలో ఒత్తిడికి లోనుకాకుండా, ఓర్పుతో ఆడటం వారి ఆట తీరు భవిష్యత్తులో పెద్ద స్థాయిలో ఆడేందుకు ఎంతగానో సహాయపడుతుంది. ఈ విజయంతో భారత దేశీయ క్రికెట్‌లో ఓ కొత్త అధ్యాయం ప్రారంభమైనట్లు కనిపిస్తోంది.

# ఛాంపియన్స్ ట్రోఫీ ఆడతాడో లేదో తేలేది అప్పుడే..!



తొలిఅడుగు, , బెంగళూరు : టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రకారం, బుమ్రా తన వెన్నునొప్పికి సంబంధించి తాజా స్కాన్ కోసం బెంగళూరుకు వెళ్లాడు. ఈ స్కాన్ రిపోర్ట్ ఆధారంగా వైద్య బృందం, అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీకి నివేదికను అందించనుంది. ఆ నివేదిక ఆధారంగా బుమ్రా తిరిగి పోటీ క్రికెట్ ఆడగలడా అనే విషయంలో నిర్ణయం తీసుకోనున్నారు. ఇంగ్లండ్‌తో జరిగే తొలి రెండు వన్డేలకు బుమ్రా అందుబాటులో ఉండడంలేదని అజిత్ అగార్కర్ వెల్లడించాడు. బుమ్రా ఫిబ్రవరి ప్రారంభంలో వైద్య బృందం నుంచి ఫిట్‌నెస్ క్లియరెన్సు పొందిన తర్వాత, వన్డే సిరీస్ చివరి మ్యాచ్‌కు తిరిగి రావచ్చని సూచించారు. “బుమ్రా ప్రస్తుతం ఐదు వారాల విశ్రాంతి తీసుకుంటున్నాడు. అతని మెరుగుదలపై ఆధారపడి, ఫిబ్రవరిలో మరింత సమాచారం తెలుస్తుంది. బీసీసీఐ ఫిజియో నుండి అప్‌డేట్ రాగానే, అతని మళ్లీ క్రికెట్‌కు తిరిగి వచ్చే అవకాశంపై స్పష్టత వస్తుంది,” అని అగార్కర్ వివరించాడు. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం బుమ్రా పూర్తిగా కోలుకోవాలని భారత జట్టు కోరుకుంటోంది. అతని గాయం పూర్తిగా నయం అయితేనే, అతను పెద్ద టోర్నమెంట్‌లో ఆడే అవకాశముంటుంది. బుమ్రా ఆరోగ్యంపై మరింత స్పష్టత వచ్చే వరకు అతని ఛాంపియన్స్ ట్రోఫీ పాల్గొనడం అనిశ్చితంగానే ఉంది. భారత జట్టు మేనేజ్‌మెంట్, బీసీసీఐ వైద్య బృందం బుమ్రా ఫిట్‌నెస్‌పై నిరంతరం నజరుపెడుతోంది. గతంలో గాయాల కారణంగా కొన్ని ప్రధాన టోర్నమెంట్లకు దూరమైన అనుభవం ఉన్న బుమ్రా, ఈసారి పూర్తిగా కోలుకుని ఛాంపియన్స్ ట్రోఫీ కోసం సిద్ధంగా ఉండాలని జట్టు కోరుకుంటోంది. అతని లేకపోవడం భారత బౌలింగ్ విభాగానికి దెబ్బతీసే అవకాశం ఉన్నందున, సెలక్షన్ కమిటీ కూడా తగిన జాగ్రత్తలు తీసుకుంటోంది. బుమ్రా పూర్తిగా కోలుకుని తిరిగి జట్టులో చేరితే, భారత బౌలింగ్ దళం మరింత బలంగా ఉండే అవకాశముంది.

# ఒక్క సిరీస్‌తో ఫెవికాల్‌లా అతుక్కుపోయారుగా.. భారత జట్టు నుంచి తప్పించడం కష్టమే భయ్యో..



తొలిఅడుగు, , భారత్, ఇంగ్లండ్ మ సిరీస్ ముగిసింది. ఇరు జట్ల మధ్య సిరీస్‌లో 5వ, చివరి మ్యాచ్ ఆదివారం ముంబైలో జరిగింది. ఇక్కడ టీం ఇండియా అద్భుతమైన ప్రదర్శన చేసి 150 పరుగుల భారీ తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించి 4-1తో సిరీస్‌ని కైవసం చేసుకుంది. ఇంగ్లండ్‌తో జరిగిన ఈ టీ20 ఇంటర్నేషనల్ సిరీస్‌లో టీమిండియాకు చాలా సానుకూల విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇందులో కొంతమంది ఆటగాళ్లు అద్భుతమైన ప్రదర్శన చేశారు. ఈ టీ20 సిరీస్‌లో కొందరు ఆటగాళ్లు భారత్ తరపున చాలా అద్భుతంగా రాణించారు. ఇంగ్లండ్ టీ20 సిరీస్ తర్వాత టీమ్ ఇండియా నుంచి వదులుకోలేని ముగ్గురు ఆటగాళ్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. శివమ్ దూబే: మిడిల్ సిరీస్‌లో స్టార్ ఆల్ రౌండర్ శివమ్ దూబేని భారత జట్టు చేర్చుకుంది. ఇంగ్లండ్‌తో జరిగిన ఈ టీ20 సిరీస్‌లో దూబే మొదట్లో జట్టులో లేడు. అయితే, తర్వాత అతనికి అవకాశం వచ్చింది. పుణెలో జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో దూబే పునరాగమనం చేసి ఇన్నింగ్స్ 53 పరుగులు చేశాడు. ఆ తర్వాత ముంబైలో 30 పరుగులు చేసి 2 వికెట్లు కూడా పడగొట్టాడు. శివమ్ దూబే కేవలం 2 మ్యాచ్‌ల్లోనే తాను ఇప్పుడు భారత టీ20 జట్టులో ముఖ్యమైన భాగమయ్యానని చూపించాడు. వరుణ్ చక్రవర్తి: టీమిండియా మిస్టరీ స్పిన్ బౌలర్ వరుణ్ చక్రవర్తికి మరో గత టీ20 సిరీస్‌లో అద్భుతంగా బౌలింగ్ చేసిన వరుణ్ చక్రవర్తి.. ఇంగ్లండ్‌తో జరిగిన ఈ సిరీస్‌లోనూ బ్యాట్స్‌మెన్‌లకు చెమటలు పట్టించాడు. 5 మ్యాచ్‌ల్లో అత్యధికంగా 14 వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డును గెలుచుకున్నాడు. వరుణ్ రీఎంట్రీ ఇచ్చిన తర్వాత బౌలింగ్ చేస్తున్న తీరు చూస్తే అతడిని భారత టీ20 జట్టు నుంచి ఎవరూ తొలగించలేరు. అభిషేక్ శర్మ: ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్ భారత క్రికెట్ జట్టు యువ స్టార్ బ్యాట్స్‌మెన్ అభిషేక్ శర్మకు అద్భుతమైనది. ఈ 21 ఏళ్ల యువ ఆటగాడు చివరి టీ20 మ్యాచ్‌లో ఈ ప్రామిసింగ్ ప్లేయర్ 54 బంతుల్లో 135 పరుగులతో తుఫాన్ ఇన్నింగ్స్ ఆడాడు. ఇది కాకుండా, అతను సిరీస్‌లో 1 హాఫ్ సెంచరీని కూడా సాధించగలిగాడు. 5 మ్యాచ్‌లలో 5 ఇన్నింగ్స్‌లలో 55.80 సగటుతో 279 పరుగులు చేశాడు. ఈ ప్రదర్శన తర్వాత, అతన్ని జట్టు నుంచి ఎవరూ తొలగించలేరు.